www.ninadam.co.in

# నినాదం

TELANGANA

శుక్రవారం, 14-02-2025

సంపుటి : 21 సంచిక : 149

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు : 12 +8
వెల : 7/-


ప్రేమికులకు..

## ఒక రోజు

- ప్రేమ పుస్తకం.. పెళ్లి సంతకం
- రెండు హృదయాలు.. మూడు ముళ్లు
- త్యాగాల పునాదులపైనే ప్రేమ సౌధం
- నేడు వరల్డ్ వాలెంటైన్ డే



స్పెషల్ స్టోరీ 4లో



## అమెరికా చేరుకున్న మోడీ

- రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
- ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
- ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
- చారిత్రక బ్లెయిర్ హౌస్‌లో మోడీకి బస

2




## సాంకేతిక రంగంలో సత్తా చాటాలి

- మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి13 ( నినాదాం న్యూస్ ) :

యువత సాంకేతికరంగంలో తమ సత్తాను చాటాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు.


మిగతా 2లో



ఒంగోలు గిత్తకు

## రూ.41 కోట్లు

- ఏపీ సీఎం చంద్రబాబు హర్షం



5



## మాలలతో మాదిగలే తట్టుకోలేదు

- మహార్, నేతకాని కులస్తులు ఎలా తట్టుకుంటారు..?
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ

2

స్వరాష్ట్రంలో రైతులకు

## వేధింపులు

- లోన్ కట్టకపోతే గేటును ఎత్తుకెళ్తారా..?
- రుణమాఫీ చేయని సీఎంను మరీ ఏం చేస్తారు..?
- ఎక్స్ వేదికగా బ్యాంకు సిబ్బంది తీరుపై కేటీఆర్ మండిపాటు



హైదరాబాద్, (నినాదం న్యూస్) :

రైతులపై బ్యాంకు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సరైందికాదని, కొన్ని సంఘటనలు చూస్తే మనసు చలిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతు కు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని అన్నారు.

మిగతా 2లో

బీసీ రిజర్వేషన్లపై చేతులు

## దులుపుకోవద్దు

- అసెంబ్లీలో అందుకు అనుగుణంగా బిల్లులు పెట్టాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

2



## పాపం..'తెల్లం'

- ఎమ్మెల్యేగా గెలిచిన ఆనందం లేకపాయె
- పార్టీ మారి కొని తెచ్చుకున్న కష్టాలు
- పదవి ఉంటుందో. ఊడుద్దో అనే హైటెన్షన్

4

బీఆర్ఎస్ బీఫారంతో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా తయారైంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడే వరకు ఈసారి బిఆర్ఎస్ నాయకులు వదిలేలా కనిపించడం లేదు. ఈ విషయంలో స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోకుండా గడవు కోరడంపై సుప్రీం కోర్టు అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీంతో పార్టీమారి కష్టాలు కొనితెచ్చుకున్న వెంకట్రావు పదవి ఉంటుందో.. ఊడుద్దో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా గెలిచిన ఆనందం లేకపోయింది. ఉప ఎన్నిక టెన్షన్ పట్టుకొంది..








12

## వన దేవతల దీవెనలు అందరిపై ఉండాలే..

### రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మినీ మేడారం జాతర సందర్బంగా గురువారం తాడ్వాయి మండలం మేడారంలోని వన దేవతలకు ఆమె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిందని, డ్రింకింగ్ వాటర్, క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని, ఎప్పటికప్పుడు అధికారులు జాతరపై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని తెలిపారు.

- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో / ములుగు ప్రతినిధి, నినాదం

# పోచంపల్లికి శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు

■ నాలుగు రోజుల్లో తమ ముందు హాజరుకావాలని వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం న్యూస్): కోడిపందేల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు గురువారం నోటీసులు ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ల్యాండ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/ఏలో ఈ ఫార్మ్‌హౌస్ ఉందని పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి. కాగా.. మూడు రోజుల క్రితం నగర శివారులో భారీ క్యాసినోను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన కలకలం రేపింది. మొయినాబాద్‌లోని ఫామ్ హౌస్‌పై దాడి చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. కోళ్ల పందాలతోపాటు క్యాసినో నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘటనలో 64 మందిని అరెస్టు చేశారు. రూ. 30 లక్షల నగదుతోపాటు 55 కార్లు, 86 కోళ్లు స్వాధీనం పరుచుకున్నారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాయిన్స్ కూడా సీజ్ చేశారు. పట్టుబడినవారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి క్యాసినో, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

# స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. అయితే కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు. ఈ సందర్భంగా గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

# చిలుకూరు పూజారిపై దాడి కేసులో..

## పోలీసుల అదుపులో మరో ఏడుగురు

రంగారెడ్డి, ఫిబ్రవరి13(నినాదం న్యూస్): మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో మరో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు తూర్పు గోదావరి, భద్రాచలం జిల్లాలకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. దాడి జరిగిన తర్వాత పరారీలో ఉన్న నిందితులలో గురువారం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత శుక్రవారం రాఘవరెడ్డి 20మంది అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి జరిగిన తర్వాత ప్రధాన నిందితుడు రాఘవరెడ్డితో పాటు మరికొంత మందిని అరెస్టు చేశారు. దీంతో మిగతా నిందితులు అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు పోలీసులు. రామ రాజ్య స్థాపనకు మద్ధతు ఇవ్వాలని రాఘవరెడ్డి 20 మంది అనుచరులతో అర్చకులు రంగరాజన్ పై దాడి చేశారు. అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడి చేశారు రాఘవరెడ్డి బ్యాచ్. దీనిపై చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి కీలక నిందితులను అరెస్టు చేశారు. మిగత నిందితుల కోసం గాలిస్తున్నారు.

# బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

■ మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం
■ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే..
■ కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, ఫిబ్రవరి13 (నినాదం న్యూస్ ): మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ముస్లింలను చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? 'బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేటతెల్లమైంది. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే' అని అన్నారు. 'ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా?. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా?. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా?. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా?. ఓడిపోతామనే భయానికే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

# అమెరికా చేరుకున్న మోడీ

■ రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
■ ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
■ ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
■ చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస



వాషింగ్టన్,ఫిబ్రవరి13(నినాదం న్యూస్): అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశంయుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురు చూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు. అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

# సాంకేతిక రంగంలో సత్తా చాటాలి

(మొదటి పేజీ తరువాయి)

మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతో పాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# మాలలతో మాదిగలే తట్టుకోలేదు

■ మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారు..?
■ రిజర్వేషన్ ఫలాలు అందరికీ దక్కాలి
■ మహార్, నేతకాని కులాలకు న్యాయం జరిగేలా చూస్తా
■ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం న్యూస్): రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గమే మాలలతో తట్టుకోలేకపోయిందని, వర్గీకరణ గ్రూపు 3లో ఉన్న మహార్, నేతకాని కులస్థులు ఎలా తట్టుకుంటారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ వర్గీకరణ సరైందని, రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని చెప్పారన్నారు. జాతీయ మహార్ నేతకాని ఐక్య వేదిక ఆధ్వర్యంలో వేదిక నాయకులు నారాయణ దుర్గే మహార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహార్, నేతకానిలకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేసి రిజర్వేషన్ కేటాయించాలనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ, పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మహార్, నేతకాని కులాలకు అన్యాయం జరగకుండా చూస్తానన్నారు. దళితుల జీవితాలను బాగు చేసిన అంబేద్కర్ మహార్ జాతికి చెందిన వారేనన్నారు. దళితులలో 59 కులాలకు దక్కాల్సిన వాటాను ఒక్క మాల కులమే ఇప్పటి వరకు అనుభవించిందని ఆరోపించారు. సర్టిఫికెట్ ల కోసం మహార్, నేతకానిలు తమ అస్థిత్వం కోల్పోవద్దని, తహసీల్దార్‌ల ద్వారా కుల సర్టిఫికెట్ సాధించుకోవాలని సూచించారు.

# 19న బీఆర్ఎస్ సమావేశం

**కేసీఆర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు**
**ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే అవకాశం**

హైదరాబాద్, (నినాదం న్యూస్): ఈ నెల 19న భారత రాష్ట్ర సమితి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగనున్నది. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాశం జరుగనుంది. త్వరలోనే పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుక జరుగనున్నది. ఈ క్రమంలో నే విస్తృత స్థాయి కార్యవర్గాన్ని సమావేశ పరచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భేటీ నిర్వాహణకు సంబంధించి పార్టీ కార్యవర్గ నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, నిర్మాణాత్మక అంశాలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించడంతో పాటు వాటిని ఎండగట్టేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి.. ప్రజలను చైతన్యం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కులగణనపై అసెంబ్లీ తీర్మానం చేస్తుందని అనుకున్నాం

■ తూతూత మంత్రంగా చర్చించి పక్కన పడేశారు
■ మాజీ స్పీకర్ మధుసూధనాచారి విమర్శలు

వరంగల్, ఫిబ్రవరి13( నినాదం న్యూస్): కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టం తెస్తారని అనుకున్నామని.. తూతూ మంత్రంగా ప్రకటన చేసి చేతులు దులుపుకున్నారని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి కాస్కో అంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. కేసీఆర్ మౌనం.. దాని పర్యావసానం గురించి వైఎస్సార్, చంద్రబాబుకు తెలుసునని.. రాబోయే రోజుల్లో కేసీఆర్ ధాటికి రేవంత్‌రెడ్డి వణికిపోవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ కడియం శ్రీహరికి ప్రాధాన్యత ఇచ్చి డిప్యూటీ సీఎం పదవి ఇస్తే.. పార్టీకి మోసం చేశాడని మండిపడ్డారు. దమ్ము, ఆత్మ విశ్వాసం ఉంటే ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మళ్లీ పూర్తిస్థాయిలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ మాట్రలాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనన్నారు. తూ తూ మంత్రంగా కుల గణనను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని.. విమర్శించారు. బీఆర్ఎస్ ఒత్తికి దిగివచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని.. రీ సర్వే ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. గుడిసె వాసులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

# సర్వే పేరుతో ఇంటికొచ్చి పట్టపగలే దోచుకెళ్లారు

■ ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని కట్టేసి.. 18 తులాల బంగారం అపహరణ
■ ఖమ్మంలో ఘటనల.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి13(నినాదం న్యూస్): ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త.. సర్వే పేరుతో, ఇంకా ఏ ఇతర అవసరాల కోసమే తలుపు కొడితే ఒక్క క్షణం ఆలోచించండి. తలుపు తీశారో.. మీ ఇల్లు గుల్లవుతుంది. ప్రతిఘటిస్తే.. మీ ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. తాజాగా అలాంటి ఘటనే ఖమ్మం జిల్లాలో వెలుగుచూసింది. వైరా మున్సిపాలిటీ సుందరయ్య నగర్‌లో శీలం యుగంధర్ రెడ్డి ఇంటి వద్దకు పట్టపగలే కారులో నలుగురు దుండగులు వచ్చారు.. సర్వేకి వచ్చామంటూ తలుపు కొట్టారు. ఆపై నలుగురు దుండగులు ఇంట్లోకి ప్రవేశించారు. ఒంటరిగా ఉన్న వృద్ధురాలు వెంకటరావమ్మ (65)ను సర్వే పేరుతో వివరాలు అడుగసాగారు. బయట ఎవరూ లేరని నిర్ధారించుకుని ఒక్కసారిగా దాడి చేసి కాళ్లు, చేతులు కట్టేసి..నోటికి ప్లాస్టర్ వేశారు. అనంతరం చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో బీరువాలో దాచి ఉంచిన 15 లక్షల రూపాయల విలువైన 18 తులాల బంగారు నగలు చోరీ చేసి కారులో పరారయ్యారని బాధితురాలు తెలిపింది. కుమారుడు శీలం యుగంధర్ రెడ్డి ఉద్యోగరీత్యా కొత్తగూడెం వెళ్లాడు. కోడలు ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలని టార్గెట్ చేసిన దొంగలు సర్వే పేరుతో ఇంట్లోకి వచ్చి చోరీకి తెగబడ్డారు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన కోడలకు చోరీ సంఘటన తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఏసిపి రహమాన్ సిఐ సాగర్ ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించిన దుండగులు.. దొంగల కోసం గాలింపు చేపట్టారు.

# బీసీ రిజర్వేషన్లపై చేతులు దులుపుకుంటే కుదరదు

■ అసెంబ్లీలో అందుకు అనుగుణంగా బిల్లులు పెట్టాలి
■ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

జనగామ,ఫిబ్రవరి13(నినాదం న్యూస్) : మోసాలు చేయడంలో ఆరితేరిన గుణం కాంగ్రెస్ పార్టీదని, మాటలు చెప్పి మోసం చేయడం ఆ పార్టీకి అలవాటేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అదో దాఖాబాజ్ పార్టీ అని అన్నారు. జనగామ జిల్లా పర్యటనలో బీసీ బిల్లుపై కవిత స్పందించారు. బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే కుదరదన్నారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా.. మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యలో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు తేవాలని.. ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు మరొక బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని.. ఈ మేరకు బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు తేవాలన్నారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేను ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయన్నారు.కానీ, జాప్యం చేసి ఇతరులు కోర్టుకు వెళ్లే అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తున్నట్లుగా నిర్దిష్టమైన సమాచారం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాలకు దిగొచ్చిన ప్రభుత్వం బీసీ బిల్లు పెడుతామని ప్రకటించిందని.. ఇదే బీసీలందరి తొలి విజయమన్నారు. మళ్లీ కుల సర్వేకు అవకాశం ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని.. 15 రోజుల కాకుండా నెల రోజుల పాటు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో 60శాతం మంది తమ ఇళ్లకు సర్వే చేసే వారు రాలేదని అంటున్నారని.. రీ సర్వేపై ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభుత్వాని సూచించారు. టోల్ ఫ్రీ నంబర్లను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.



### ఉచిత పథకాలపై
## కనువిప్పు కలిగేనా ?

సంపాదకీయం

ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడీ ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిది.

# ప్రేమికులకు... ఒక రోజు



- ప్రేమ పుస్తకం..పెళ్లి సంతకం
- రెండు హృదయాలు మూడు ముళ్లు
- త్యాగాల పునాదులపైనే ప్రేమ సౌధం
- నేడు వరల్డ్ వాలెంటైన్ డే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ప్రేమ.. ప్యార్.. లవ్.. మొహబ్బత్.. ఇలా ఏ భాషలో చెప్పినా భావం ఒక్కటే ప్రేమ. దీని కోసం కొందరు ప్రాణాలర్పిస్తే.. మరికొందరు పాలరాతి టెంపుల్?లను కట్టించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రేమను గెలిపించుకున్న వారు కొందరైతే.. ప్రేమలేని జీవితాన్ని ఊహించలేమంటూ ప్రాణాలు విడిచిన వారు మరి కొందరు. ప్రేమ ఎప్పుడూ.. ఎలా పుడుతుందో ఎవరూ చెప్పలేరు. అయితే ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజున ఎప్పుడో ఒకసారి ప్రేమలో పడతారనేది జగమెరిగిన సత్యం . ప్రేమ.. యుగ యుగాలుగా, తరతరాలుగా ఏ భాషకు, మరే భావానికి లొంగని అనిర్వచనీయ పదం. అధిక శాతం లవర్స్? తమ ప్రేమను వ్యక్తం చేయడానికి 'వాలైంటెన్స్?డే' ను ఎన్నుకుంటారు. ప్రేమించుకున్న రెండు మనుసులను పెళ్లి వరకు తీసుకెళ్లి, జీవితాంతం కష్ట సుఖాలను సమంగా పంచుకుంటూ తోడునీడగా కలిసుంటేనే ఆ ప్రేమకు సార్థకత. యవ్వనపు తొలిదశ కాస్త కవితాత్మకంగా మాట్లాడితే కరిగిపోతున్న ప్రేమికులకు కొదవలేదు. ఆకర్షణ ఉచ్చులో పడి వ్యక్తిత్వ లోపం గల వ్యక్తులను నమ్మి ఆపైన వంచనలకు గురయ్యామని మౌన పోరాటలకు ఆశ్రయిస్తున్న యువతులూ ఉన్నారు. ముక్కుమొహం తెలియని వ్యక్తులను జీవితాధారంగా భావించి చేసే స్థాయిలో ఉంటున్నాయి.

**వాలెంటైన్ డే స్మృత్యర్థం..!**

వరల్డ్ లవర్స్ డే గురించి రకరకాల స్టోరీలు ప్రచారంలో ఉన్నాయి. రోమన్లు ఫిబ్రవరి 14న జరుపుకున్న శుద్ధీకరణ పండుగ క్రమంగా మార్పుపొంది ఒక ప్రణయోత్సవంగా మారిపోయిందంటారు. అమ్మాయిల పేర్లను చిటీల మీద రాసి ఓ డబ్బాలో ఉంచి లాటరీ తీసి ఏ అబ్బాయికి ఏ అమ్మాయి పేరు వస్తుందో వాళ్లిద్దరూ కలిసి పెళ్లి చేసుకోవడం ఆ పండుగ ప్రత్యేకత. దీన్ని ప్రస్తుతం పాశ్చాత్యులు 'వాలెంటైన్స్ డే' పేరిట సెలబ్?రేషన్? జరుపుకుంటున్నారు. క్రీ.శ.270 వ సంవత్సరంలో ప్రేమ కోసం ప్రాణాలను అర్పించిన వాలెంటైన్ అనే ప్రేమికుడి స్మృత్యర్థం ఫిబ్రవరి 14న ప్రతీ ఏడాది 'లవర్స్? డే' గా జరుపుకుంటున్నారు.

**ఆకర్షణకులోనై ప్రేమ...**

ఆకర్షణ ప్రాతిపదికనో జన్మించే ప్రేమ చిరకాలం నిలబడే అవకాశం లేదు. తనను తాను అరగదీసుకుంటే గంధం పరిమళాలను వెదజల్లినట్లు, తనవునిండా గాయాలైతేనే వెదురు తలపులూరే గానాన్నిచ్చినట్టు ఒకరి కోసం ఒకరు త్యాగాలు చేసుకోగలిగి, బలహీనతలను కూడా ప్రేమించగలిగి పెళ్లితో జీవితాన్ని శాశ్వతంగా ప్రేమమయం చేసుకున్న దంపతులు మన మధ్య కూడా ఎందరో ఉన్నారు. నేటి యువత ' ప్రేమ' పేరుతో ఆకర్షణకు లోనై.. ఆలోచన.. విచక్షణా జ్ఞానం మరుస్తోంది. ప్రేమ తిరస్కారానికి గురైన సందర్భంలో అరాచకానికి దిగడమో యాసిడ్ దాడులు, గొంతు కోసి చంపడం లాంటి దుశ్చర్యలకు దిగుతోంది. మరికొన్ని సంఘటనల్లో ప్రేమ పేరుతో వంచనకు గురై తలదించుకుంటున్న వారుకొందరైతే.. మరి కొందరు మోసపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ప్రేమ, పెళ్లిపై స్పష్టమైన అవగాహన లేని వయసులోనే దాని వెంట పడి పరుగులు పెడుతూ కుటుంబాలకు ఆవేదన మిగులుస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రేమను తిరస్కరించినందుకు ఆయేషా. ప్రణీత, స్వాప్నిక, ప్రసన్న, లక్ష్మి లాంటి ఎందరో యువతుల నిండు జీవితం బలైంది. అయితే ఏమీ ఆశించని ప్రేమ. పెళ్లి వరకూ వెళ్లి నిండు జీవితాలతో సంతోషంగా గడపాలని అందరం ఆకాంక్షిద్దాం.

**కలుషిత ప్రేమతో హింసాగ్ని..**

రెండు శరీరాల్లోని ఒకే హృదయం లాగా అడుగడుగునా ఎదురయ్యే అనుభవాలను పునాదుల మీద అభ్యుదయ సౌధం నిర్మించిన ప్రేమ అప్పుడప్పుడు గతి తప్పుతుంది. వక్రమార్గాన రక్తాభిషేకాన్ని కోరుతోంది. విపరీత పైత్యపు ధరణులతో కలుషిమై హింసాగ్ని కురిపిస్తోంది. ప్రేమ పవిత్రతను నాశనం చేస్తోంది. ఇష్టపడితే చాలు ప్రేమ అందాల్సిందేనన్న ఆదిపత్య ధోరణి పెరుగుతోంది. తిరస్కారానికి గురైన సందర్భల్లో అరాచానికి దిగడమో యాఇడ్ దాడులకు పాల్పడడం లాంటి దుశ్చర్యలకు దిగుతోంది. అయోషా, ప్రణీత, స్వాప్నిక, ప్రసన్న, లక్ష్మి ఏ పేరైతేనేం ప్రేమను తిరస్కరించినందుకు నిండు జీవితాలను బలి తీసుకున్న ఘటనలు మన కళ్ల ముందే కన్పిస్తాయి.


**యువత గుర్తుంచుకోవాల్సినవి..**

బాయ్ ఫ్రెండ్, గర్ల్ఫ్రెండ్ ఉండటం స్టేటస్ సింబల్ ఎంత మాత్రం కాదు.
ప్రేమించడం వేరు.. ప్రేమిస్తున్నాననే భావన వేరు.. ఆకర్షణకు వ్యత్యాల్యానికి మధ్య సున్నితమైన తేడాను గుర్తించాలి.
ప్రేమనను ప్రతిపాదించేందుకు పదహారేళ్ల వయస్సు ఉండడు మాత్రమే అర్హత కాదు.జీవితంలో ప్రేమ ఒక భాగం మాత్ర మే. ప్రేమే జీవితం కాదు.ప్రేమ కోసం చావాలనుకోవడం, చంపాలనుకోవడం రెండూ నేరమే. ప్రేమకు మరణం ఉండదు.. మరణానికి కారణం ప్రేమ కారాదు. ప్రతిపాదించినంత మాత్రానా అంగీకరించేందుకు, తిరస్కరించేందుకు ఎదుటి వ్యక్తికి హక్కుందని గుర్తించాలి.కళ్లలోకి.. కళ్లుపెట్టి చూసుకున్నంత మాత్రానా కడుపులో ఆకలి తీరదని తెలుసుకోవాలి.ఆర్థిక స్థిరత్వం, వ్యక్తిత్వం లేని ప్రేమ ఎల్లకాలం నిలవదని గుర్తించాలి.

## గిరిజన జాతరలో బంగారమే నైవేద్యం

**.వరంగల్,ఫిబ్రవరి13(ఆర్ఎన్ఎ):** మేడారం జాతరలో బెల్లాన్నే బంగారంగా పిలుస్తారు. సమ్మక్క సారలమ్మ గద్దెల నుంచి కనీసం చిటికెడు బెల్లాన్నైనా ప్రసాదంగా తెచ్చుకోవాలని భక్తులు పోటీ పడుతుంటారు. ఎక్కడైనా దేవుళ్లకు నైవేద్యంగా పండ్లు, పదార్థాలను పెడుతుంటారు. బంగారాన్ని నైవేద్యంగా స్వీకరించే ఏకైక జాతర మేడారం మాత్రమే. వీటితో పాటు సమ్మక్క సారలమ్మలకు చీర, గాజులు, పసుపు కుంకుమలు చెల్లించి చల్లగ చూడమని వేడుకుంటారు.పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ జాతరకు ఇప్పుడు కోట్లాదిగా భక్తులు వస్తున్నారు. అయితే, జాతరకు వెళ్లేదారిలో దప్పిక, నీరసం రాకుండా బలవర్ధకమైన బెల్లాన్ని తమ వెంట తీసుకువెళ్లేవారు. గిరిజనులు ఎంతో ఇష్టంగా తీసుకునే బెల్లాన్నే అమ్మవార్లకు కూడా నైవేద్యంగా సమర్పించేవారు. వారు భక్తి శ్రద్ధలతో సమర్పించే ఈ నైవేద్యమే ఆ వనదేవతలకు బంగారంతో సమానంగా భావిస్తారని విశ్వశిస్తారు. బెల్లానికి అడవి బిడ్డలు ఎంతో ప్రాధాన్యాన్నిస్తారు. అమ్మవార్లకు సమర్పించేది కాబట్టి దీనినే కాలక్రమేణా బంగారంగా పిలువడం మొదలైందని చెప్తారు. ఁకాకతీయుల కాలం నుంచే అమ్మవార్లకు ఇక్కడ బెల్లం సమర్పించడం జరుగుతుంది. పూర్వం చాలా దూరం నుంచి భక్తులు ప్రయాణించి ఎడ్ల బండ్ల మీదకెళ్లి వచ్చి అమ్మవార్ల దగ్గరికి చేరుకునేవారట. ఇక్కడే వారం లేదా పది రోజులు ఉండేవారట. ఆకలి వేసినప్పుడు త్వరగా శక్తిని అందించే బెల్లం పానకంతో తయారు చేసే ఆహారాన్ని తీసుకునేవారట. అందుకే అది అప్పటినుంచి చాలా విలువైనదిగా భావించి.. సమ్మక్క-సారలక్కకు సమర్పించడం ప్రారంభమైందని స్థానికులు చెబుతారు.రెండేళ్లకోమారు జాతర జరిగితే..ఏడాదికోమారు మినీ జాతర సాగుతుంది. అతిపెద్ద ఆదివాసీ జాతర మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర మళ్లీ మొదలైంది. వన దేవతల దర్శనం కోసం రాష్ట్రవ్యాప్తంగా భక్తులు మినీ మేడారం జాతరకు బయలుదేరి వెళ్తున్నారు. చల్లని తల్లులకు బంగారాన్ని గుట్టలుగా పోగుచేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ పండుగకు ఇప్పుడు ఎన్నో రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారు. వచ్చిన వారంతా అమ్మవార్లకు బంగారాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

### ప్రేమను పగ బట్టిన
## కుల ఉన్మాదం



**-ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం సందర్భంగా**

**కొడంగల్ ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** వీచే గాలిలో.... ఊగే కొమ్మలపై... చిలక గోరింకలు ప్రేమగా విహరిస్తాయి... బుర్రు... న ఎగిరిపోతాయి వేటగాడి దాడి నుండి కాపాడుకోవడానికి.... కానీ ఏ పక్షి గుంపు ఆ చిలక గోరింకల మీద దాడి చేయదు! తెల్లని పావురాల జత కోరుకుంటుంది మానవ ఉన్మాదం నుండి ఎర్రని రక్తం ఎప్పటికీ చిందించకూడదని స్వేచ్ఛగా విహరించాలని..... కానీ ఏ పక్షి గుంపు ఆ పావురాల జత మీద దాడి చేయదు!! రెండు మానవ హృదయాలు కోరుకుంటాయి చిలక గోరింకల లాగా... ఎగిరే పావురాలు లాగా..... స్వేచ్ఛగా విహరించాలని..... కానీ ఒక మానవ మృగాల గుంపు వచ్చి ఈ హృదయాలను బద్దలు కొట్టి హింసిస్తుంది....?ఎందుకంటే వాళ్లు ప్రేమించుకున్నారు ఎందుకంటే వాళ్లు వారి కన్నా తక్కువ “కులం” వారిని ప్రేమించారు ఎందుకంటే వాళ్లు వాళ్ల “ఆర్థిక స్తోమత” కు తక్కువగా ఉన్న వారిని ప్రేమించరు... కాబట్టి వాళ్ల ప్రేమ నిరాకరించబడుతుంది. వాళ్ల ప్రేమను తుంచి వేయబడుతుంది. వాళ్ల ప్రేమ మీద దాడి చేయబడుతుంది. చివరకు వాళ్లను వాళ్ల ప్రేమను చంపి వేయబడుతుంది.మానవత్వం ఎరుగని కుల దురాహంకారంలి: ప్రేమించి కులాంతర వివాహాలు చేసుకున్న ప్రేమ జంటలపైన కులం పేరుతోటి మతం పేరుతోటి జరుగుతున్నటువంటి హింస ఖండా నేటి ఆధునిక భారతంలో కూడా కొనసాగుతుంది అంటే టెక్నాలజీ ఎంత పెరిగిన మనుషులలో మార్పు ఎందుకు లేదు? జీవించి ఉండడం కన్నా అంతం చెయ్యాలి అని ప్రతికార చర్యకు ఎందుకు పోతున్నారు? కులం ఏది అయినా మనిషిని మనిషిగా ఎందుకు గౌరవించడం లేదు? ప్రేమకు కులం లేదు కానీ ప్రేమించుకున్న మనుషుల పట్ల ఉన్మాదం చెలరేగుతుంది.లికులం ఏదైనా వివక్షను ఎదుర్కొంటున్నది మహిళలేలి: కులాంతర వివాహాలు చేసుకున్న అమ్మాయిలు తన జీవిత భాగస్వామి పెళ్లయ్యాక తమకన్నా సామాజికంగా వెనుకబడిన కులం అయితే కులం తక్కువ వాడిని పెళ్లి చేసుకుంది అని సమాజంలో వివక్షను ఎదుర్కొంటుంది పుట్టింటి వారి ఇంటికి రాక నిరాకరించబడుతుంది సమాజంలో ఇదొక రకమైన వివక్ష అయితే తన జీవిత భాగస్వామి తమ కన్నా ఎక్కువ కులం వాడైతే కులం తక్కువ గల అమ్మాయి మా ఇళ్లల్లోకి వచ్చిందని వెలివేతకు గురవుతుంది ఇంట్లోకి రావడానికి నిరాకరించబడుతుంది ఒక అమ్మాయి ప్రేమ పెళ్లి చేసుకున్నప్పుడు ఏదో ఒక వివక్షను కచ్చితంగా ఎదుర్కోవాల్సి వస్తుంది.కులఉన్మాద కత్తులకు బలవుతున్న దళిత యువకులులి: కులాంతర ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న యువకులలో తమకన్నా తక్కువ కులం అమ్మాయిలను పెళ్లి చేసుకుంటే తన కులం నుండే ఇంట్లో నుండి వెలివేతలకు గురవుతుంటాడు వివక్షను ఎదుర్కొంటాడు కానీ తమ కన్నా ఎక్కువ కులం అమ్మాయిలను పెళ్లి చేసుకున్న దాంట్లో అత్యధికంగా కుల ఉన్మాదపు కత్తుల వేటలో బలైన వారు దళిత యువకులే ఉన్నారు.ప్రేమకు కులం, ఆస్తులు అంతస్తులు కాదు ఆశయం ముఖ్యంలి: ప్రేమ అనేది ఒక కులాన్ని , ఆస్తులను, అందాన్ని చూసి ప్రేమిస్తే అది ప్రేమ కాదు అది శాశ్వతంగా నిలవదు జీవిత భాగస్వామి మనసు, ప్రేమ,త్యాగం మంచితనం తో ఉండాలి అది ఒక ఆశయం కోసం పనిచేసే లక్ష్యం ఉండాలి.ఆశయాల కోసం పనిచేసిన అమర ప్రేమల ఆదర్శంలి: సమాజంలో మానవ అభివృద్ధి కోసం మసమానతలు రూపుమాపటం కోసం కఠిన పేదరికం అనుభవిస్తూ.. తన కడుపున పుట్టిన పిల్లలు చనిపోతున్న కానీ పిల్లలకు పాలకు బదులుగా రక్తం వస్తున్న కూడా తన కుటుంబం కన్నా వ్యవస్థ లో ఆర్థిక, సామాజిక అసమానతలు రూపుమాపడం కోసం పాటుపడిన మహోన్నత మైన ప్రేమ జంటలు మనకు ఆదర్శం.. కారల్ మార్క్స్ జెన్నీ మార్క్స్ ప్రేమ నేటి యువ ప్రేమ పక్షులకు కు ఆదర్శం......సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే దాంపత్యం వారి జీవిత త్యాగాలు మాకు ఆదర్శం.....డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రమాబాయి అంబేద్కర్ ల జీవిత త్యాగాలు ఆదర్శం...

ప్రేమలో నిలిచి గెలిచిన ప్రేమలకు శుభాకాంక్షలు ఈ వ్యవస్థలో కూరుకుపోయిన కుల ఉన్మాదపు గోడలను బద్దలు కొట్టి అంతరాల దొంతరల సమాజాన్ని మార్చుటకై కులాంతర ప్రేమ వివాహాలు చేసుకుని కుల అసమానతలు రూపుమాపుటకై సమానత్వానికై పయనిస్తున్న జంటలకు శుభాకాంక్షలు తెలుపుతూ...
ఆశయాల ప్రేమకు స్వాగతం
స్వేచ్ఛ సమానత్వానికై పోరాడుదాం!
నిర్ణయాధికారా హక్కు కాలరాస్తున్న ఉన్మాద చర్యలపై గర్జిద్దాం!!
జీవించే హక్కు పై జరుగుతున్న దాడి నుండి ప్రేమ జంటలను కాపాడుకోవడానికి పోరాడుదాం!!!

**వై గీత,**
**ప్రగతిశీల మహిళా సంఘం**
**రాష్ట్ర కార్యదర్శి : 8639450138**

# పాపం... 'తెల్లం'

- ఎమ్మెల్యేగా గెలిచిన ఆనందం లేకపాయే
- పార్టీ మారి కొని తెచ్చుకున్న కష్టాలు
- పదవి ఉంటుందో .. ఊడుద్దో అనే హైటెన్షన్
- అనర్హత వేటుకు ముందే రాజీనామా ఊహాగానాలు
- రాజకీయ భవిష్యత్తుపై ఆందోళన



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం న్యూస్):** “ బిఆర్ఎస్ బీఫారంతో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పరిస్థితి గందరగోళంగా ఉంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడే వరకు ఈసారి బిఆర్ఎస్ నాయకులు వదిలేలా కనిపించడం లేదు. ఈ విషయంలో స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోకుండా గడవు కోరడంపై సుప్రీంకోర్టు అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీంతో పార్టీమారి కష్టాలు కొనితెచ్చుకున్న వెంకట్రావు పదవి ఉంటుందో.. ఊడుద్దో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా గెలిచిన ఆనందం లేకపోయింది. ఉప ఎన్నిక టెన్షన్ పట్టుకొంది “

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** ఎమ్మెల్యే కావాలన్న తెల్లం వెంకట్రావు కోరిక నెరవేరినా గెలిచిన ఆనందం లేకపోయింది. సుప్రీంకోర్టులో ఎదుర్కొంటున్న అనర్హత పిటీషన్ కేసు తెల్లంసహా పార్టీమారిన ఎమ్మెల్యేలకు మనశ్శాంతి లేకుండా చేస్తోంది.

పవర్ అనుభవించాలంటే అధికార పార్టీలో ఉంటేనే సాధ్యం అనే భావనతో పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారు. అభివృద్ధి పేరుతో పార్టీ మారితే బిఆర్ఎస్ నాయకత్వం అంతగా పట్టించుకోదని, గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి కారు పార్టీలో చేరిన వారి ఉదంతాన్ని గుర్తు చేసుకొని చకచకా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.అయితే అప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన వారిలో మెజారిటీ ఎమ్మెల్యేలు పార్టీ మారడంతో శాసన సభాపక్షం విలీనమైనట్లు స్పీకర్ ప్రకటించడంతో వేటువేసే గండం తప్పింది. ఇపుడు కూడా అలాగే చేయాలని కాంగ్రెస్ ప్రయత్నించినా బిఆర్ఎస్ ఆదిలోనే అడ్డుకోవడంలో విలీనం సాధ్యం కాలేదు. అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవులు కోల్పోయేలా బిఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుండటంతో పదవి ఉంటుందో, ఊడిపోతుందో తెలియని పరిస్థితి. అనర్హత వేటుపడితే ఆరేళ్ళు మళ్ళీ పోటీచేసే అవకాశం ఉండదు. అదే జరిగితే రాజకీయ భవిష్యత్తుకి గ్రహణం పట్టినట్లే అని చెప్పవచ్చు. ఆ స్థితి రాకముందే రాజీనామా చేస్తే ఉప ఎన్నికల్లో పోటీచేసే చాన్స్ వస్తుంది. అయితే పార్టీమారిన వారిని గత ఎన్నికల్లో ఓటర్లు తిరస్కరించడంతో అదే తీర్పు ఇస్తే తమ రాజకీయ భవిష్యత్తు ఏంటని జంప్ జిలానీలు భయపడుతున్నట్లు తెలుస్తోంది. పోనీ పదవి కోసం యూటర్న్ తీసుకుందామని ఒకరిద్దరు ఆలోచిస్తున్నా కారు దిగిన వారిని మళ్ళీ కారు ఎక్కించడానికి బిఆర్ఎస్ నాయకత్వం సిద్ధంగా లేదు. పార్టీ మారిన వారి పట్ల కఠినంగా ఉండి చట్టపరంగా వేటువేయిస్తే వలసలకు చెక్ పెట్టవచ్చు అనేది బిఆర్ఎస్ ఆలోచన. వాస్తవానికి అదే భయంతో పార్టీ మారడానికి ఊపు చేసిన మరికొందరు ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గినట్లు తేటతెల్లం అవుతోంది. జోరుగా 'ఉప ఎన్నికపైనే చర్చలు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పార్టీ మారిన నేపథ్యంలో ఉప ఎన్నిక చర్చనీయాంశమైంది. అనర్హత వేటు పడినా లేదా రాజీనామా చేసినా ఉప ఎన్నిక తప్పదని జనం చర్చించుకుంటున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్ కేసు విచారణ సుప్రీంకోర్టులో ఈనెల 18న ఉంది.ఆరోజు ఎమ్మెల్యేల తరపు లాయర్ తమ సుధీర్ఘ వాదనలు వినిపించనున్నారు. ఇరుపక్షాల వాదనల అనంతరం సుప్రీంకోర్టు తీర్పు వెలువడనుంది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయమై చర్యలు తీసుకోవడానికి ఇంకెంత సమయం కావాలంటూ ఇప్పటికే రెండుసార్లు సుప్రీంకోర్టు స్పీకర్‌ని ప్రశ్నించింది. కేసు విచారణ వేగాన్ని బట్టి నెల రోజుల్లోనే తీర్పు వస్తుందని అంతా భావిస్తున్నారు. ఇదిలా ఉంటే రాజకీయంగా వెంకట్రావు పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైందని చెప్పవచ్చు. ఒకవైపు సుప్రీంకోర్టులో కేసు వత్తిడి, మరోవైపు సొంతపార్టీలో పొదెం వర్గం నుంచి వ్యతిరేకత మనశ్శాంతి లేకుండా చేస్తోంది. ఇసుక ర్యాంపుల్లో అవినీతి అక్రమాలకు అండగా నిలిచారనే నిఘా వర్గాల సమాచారంతో ఎమ్మెల్యేపై అవినీతి మరక విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే విషయమై ఉమ్మడి ఖమ్మం జిల్లాకి చెందిన మంత్రి విషయంలో కూడా సీఎం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇసుక ర్యాంపుల వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే గాకుండా పార్టీకి చెడ్డపేరు వస్తుండటంతో రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చినా లేదా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా ఎఫెక్ట్ పడుతుందనే భావనతో ర్యాంపుల్లో అవినీతి అక్రమాలను కట్టడి చేయడం కోసం సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఇసుక ర్యాంపులు ఉన్న ప్రాంతాల రాజకీయ పరిస్థితులపై ఆరా తీస్తున్న సీఎం భద్రాచలంపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అభివృద్ధి విషయం మరచి కేవలం పలకరింపులు, పరామర్శలకే ఎమ్మెల్యే పరిమితమైనారనే విమర్శలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడం గమనార్హం. ఈ పరిస్థితులను అనుకూలంగా మలచుకొని రాజకీయంగా పైచేయి సాధించడం కోసం ఒకవైపు కాంగ్రెస్‌లో పొదెం వర్గం, మరోవైపు బిఆర్ఎస్ నాయకత్వం పావులు కదుపుతోంది. భద్రాచలం ఎమ్మెల్యే స్థానానికి ఉప ఎన్నిక ఖాయమనే ధీమాతో ఉన్న బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తరచూ నియోజనవర్గంలో పర్యటిస్తూ కేడర్‌ని సమాయత్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు కోసం పొదెం వర్గం గంపెడు ఆశలు పెట్టుకొని ఎదురుచూస్తోంది. పదవి పోయే స్థితి వస్తే తమ నాయకుడు వెంకట్రావు ముందుగానే రాజీనామా చేసి తిరిగి పోటీచేసి గెలిచి చూపిస్తారని అనుచరులు చెబుతున్నారు. అధికార పార్టీలో అంతర్గత గ్రూపుల గొడవ, అధికార, ప్రతిపక్ష పార్టీల నడువ తగ్గేది లేదన్నట్లుగా సాగుతున్న సోషల్ మీడియా వార్ భద్రాద్రి రాజకీయాన్ని వేడెక్కిస్తున్నాయని చెప్పవచ్చు.

# మెరుగైన సేవలు అందించాలి

● మున్సిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు, సమర్థవంతమైన పరిపాలనతో మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మునిసిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు.పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, నీటి సరఫరా ప్రణాళిక, టౌన్ ప్లానింగ్, పన్ను వసూలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చెత్త పేరుకుపోతున్న 1248 ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని, వీటిలో ఎన్ని శుభ్రం చేశామో వాస్తవిక వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేటు స్థలాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మరొకసారి అక్కడ చెత్త పేరుకొని పోకుండ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేటు ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఇతర ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా స్థల ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ముందుగా బేసిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డంప్ యార్డ్ వద్ద సిమెంట్ రోడ్లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్పోరేషన్ పరిధిలో ప్రతి రోజూ చెత్త సేకరించి, డంపింగ్ యార్డ్ కు తరలించేలా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి 15 రోజులలో డివిజన్ల వారీగా ప్రణాళికలు సమర్పించాలని అన్నారు.


నగరం కార్పొరేషన్ పరిధిలో మార్కెట్, జ్యూస్ షాపులు, హెూటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాల నుంచి చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వ్యాపారుల నుంచి రెగ్యులర్ గా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ చెత్త సేకరణ సమయాలలో మార్పులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గతంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు అధికంగా వచ్చిన డివిజన్‌లలో వ్యాధుల నియంత్రణకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకుని అధికారులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. నూతనంగా నిర్మించే రోడ్ల నాణ్యత పరీక్షించే వరకు బిల్లుల చెల్లింపు చేయవద్దని అన్నారు.నగరంలో జరుగుతున్న నిర్మాణాల సామాగ్రి, ఇటుకలు, ఇసుక, సిమెంట్ రోడ్ల పై వేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని, ఎవరైనా వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, భారీగా జరిమానాలు విధించాలని, ఈ జరిమానా వార్తలను పత్రికలలో ప్రచురించాలని, అనుమతులు జారీ చేసే సమయంలోనే దరఖాస్తుదారులకు ఈ అంశాలను తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోడ్డు మీడియన్ దగ్గర మట్టి కుప్పలు తొలగించాలని, నగరంలో స్ట్రీట్ లైట్స్ పని తీరు మానిటర్ చేయాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే భావన ఉంటేనే జిల్లాలో ఉండాలని, నగరంలో పారదర్శకంగా సమర్థవంతమైన పాలన అందించాలని, రూల్స్ ను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తే వేటు తప్పదని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తనకు పని కంటే ఎవరు ముఖ్యం కాదని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి మునిసిపల్ కమీషనర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత సమీక్షలో తీసుకున్న నిర్ణయాల మేరకు ప్రతి డివిజన్ కు పారిశుద్ధ్య ప్రణాళిక, కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ల వారీగా ఖాళీ స్థలాల జాబితా తయారు చేసి చెత్త వేయకుండా ఓనర్లకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి షాపింగ్ మాల్స్ లో ర్యాంప్ ఏర్పాటు పూర్తి కావాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, ఎస్.ఈ. వి. రంజిత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్రిష్ణాలాల్, ఏ.సి.పి. వసుంధర, ఉద్యానవన శాఖ అధికారిణి రాధిక, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, ఇన్చార్జి డిసిపి రాజ్ కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ. రవి, మెప్మా పి.డి. మహేందర్, టి.ఎం.సి. సుజాత, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, తదితరులు, పాల్గొన్నారు.

# మల్లూరు జీపీలో జాడలేని రికార్డులు

● బదిలీ అయి నెల దాటినా రికార్డులు అప్పజెప్పని వైనం
● అక్రమాలు దిద్దుకోవడానికే అని విమర్శలు
● పట్టించుకోని అధికారులు

**మంగపేట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులు, రిజిష్టర్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేవని తెలుస్తుంది. మండలంలోని కమలాపురం, మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఇతర గ్రామ పంచాయతీలకు బదిలీ చేస్తూ జనవరి 4వ తేదిన జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో మల్లూరు గ్రామ పంచాయతీ నుండి బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శి బదిలీ అయి నెల రోజులు దాటినా మల్లూరు గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులు, రిజిష్టర్లు ఇప్పటికీ తన వద్దనే ఉంచుకున్నట్లు సమాచారం. మల్లూరు గ్రామ పంచాయతీలో 2003 - 24, 2004 - 25 రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి పన్నుల రూపంలో వసూలు చేసిన సుమారు మూడు లక్షల రూపాయలు నిధులు పక్కదారి పట్టినట్లు ప్రచారం జరుగుతుంది. దుర్వినియోగం అయిన జీపీ నిధుల అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కోసం రికార్డులను, రిజిస్టర్లను సరి చేసుకోవడం కోసమే మల్లూరు గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులు, రిజిస్టర్లు మల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాకుండా బయట ఉంచినట్లు తెలుస్తుంది. కాగా మల్లూరు గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లను సరిదిద్దడంలో సదరు కార్యదర్శికి మండలంలోని ఓ మారుమూల గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు గతంలో డిప్యుటేషన్ పై వేరే మండలంలో విధులు నిర్వహించి తాజాగా డిప్యుటేషన్ క్యాన్సిల్ చేయించుకుని మంగపేట మండలంకు వచ్చిన ఓ పంచాయతీ ఉద్యోగి కూడా తమదైన సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు పంచాయతీరాజ్ విభాగానికి చెందిన కొంతమంది బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.


ORDER:


## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 13( నినాదం న్యూస్):** సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ మల్లికార్జున నగర్ రైల్వే స్టేషన్ రోడ్డు రాజీవ్ వీకర్ సెక్షన్ దగ్గర లో కార్పొరేటర్ శ్రీమతి శ్రీ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. అక్కడ ఉన్న పాత డ్రైనేజీ సిస్టం తీసివేసి కొత్త లైన్ వేయాలని కాలనీ ప్రజల కోరగా ఈ సమస్యను వెంటనే పరిష్కారించాలని అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఇబ్రహీం స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, సయ్యద్ సాజిద్, భాస్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



**వైరా, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలిపాక సతీష్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షుడిని తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలవడం జరిగింది అలాగే నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాలు మరి ముఖ్యంగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు గురించి వారితో రాష్ట్ర కమిటీ చర్చించడం జరిగింది దీనిపై వారు సానుకూలంగా స్పందించి నాయి బ్రాహ్మణుల కార్పొరేషన్ ప్రభుత్వ పరిశీలనలో ఉంది నా వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అంటేనే బీసీల పార్టీగా వారు చెప్పుకొచ్చారు.

# నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి..

● మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి13(నినాదం న్యూస్):** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటి ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు హామీలపై ప్రశ్నిస్తారనే భయంతోనే

# రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

● కొర్రీలు, వాయిదాల పద్దతి లేకుండా ఏ పథకం అమలు లేదు
● కాంగ్రెస్‌లో మళ్లీ అదే ముఠాల సంస్కృతి
● సీఎం పదవికి ఢిల్లీలో పైరవీలు
● కేసీఆర్‌ది సుస్థిర, కాంగ్రెస్‌ది అస్థిర ప్రభుత్వం
● మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** ఆరు హామీలపై ప్రశ్నిస్తారనే భయంతో పాటు రేవంత్ మొహం చూడటం ఇష్టం లేకనే రాహుల్ వరంగల్ పర్యటన రద్దు చేసుకున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రీసర్వేలు, వాయిదాల పద్ధతి లేకుండా ఏ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లిద్దరూ ఐరన్ లెగ్ లేనని వారెక్కడ కాలు పెడితే అక్కడ కాంగ్రెస్ బుగ్గి పాలై బొగ్గులుగా మారుతోందని జీవన్ రెడ్డి వ్యాఖ్యా నించారు. తాజాగా కులగణన రిపోర్టు పట్టుకెళ్లినా రేవంత్ ను కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోలేదని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు జరగక పోవడం, రుణమాఫీ, రైతు భరోసా, పెన్షన్లు, తులం బంగారం, ప్రతీ మహిళలకు రూ.2500 వంటి ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సివస్తుందనే భయంతో రాహుల్ గాంధీ తెలంగాణకు రావడానికి భయపడుతున్నారని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ లో మళ్లీ అదే ముఠాల సంస్కృతి రాజుకుంటున్నదని ఆయన తెలిపారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి నేతలు ఎవరికి వారే గుంపులుగా విడిపోయి ఢిల్లీలో సీఎం పదవి కోసం పైరవీలు చేసుకుంటూ పాలనను గాలికొదిలేసారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. కొర్రీలు, వాయిదాల పద్ధతి లేకుండా ఏ పథకం అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు జీరో వస్తుందని, హామీలు అమలు చేయని కాంగ్రెస్ నాయకులను గ్రామ పొలిమేరల్లోకి రాకుండా తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ బీజేపీ లు కలిసి పోటీ చేసినా వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ విజయాన్ని అడ్డుకోలేరని, రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా కారు రావాలి, కేసీఆర్ కావాలి అని ప్రజలు కోరుకుంటున్నార న్నారు అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంకిషన్ రావు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తదితరులున్నారు.

# మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు

● వైరా ఏసీపీ రహెమాన్...



**వైరా, (నినాదం న్యూస్):** సామాజిక మాధ్య మాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ రహెమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ కుల మత ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు వీడియోలు ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించే విధంగా ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు.ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్టులను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని.. కావునా సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి




**వైరా, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తలు ఉపాధ్యాయులుతో సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ నాయకురాలు శ్రీలత రెడ్డి నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు అనుబోతు వెంకటకృష్ణ గోపాలకృష్ణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీటక జనీత వ్యాధులపై డీఎంహెచ్‌ఓ సమీక్ష



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో పని చేస్తున్న వివిధ పిహెచ్సి ల ల్యాబ్ టెక్నీషియన్లు , నోడల్ సూపర్వైజర్లు ,సబ్ యూనిట్ అధికారులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ జిల్లా లో కీటక జనిత వ్యాధులు ముఖ్యంగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు మలేరియా,యాక్టివ్, పాసివ్ రక్తపూతల పరీక్షలను పెంచాలని, నోడల్ అధికారులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు యాంటీ లార్వెల్ స్ప్రే, ఫ్రైడే డ్రైడే, లార్వా నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం రోజువారీ గృహ సందర్శనలో జర సర్వే తో పాటుగా కీటక జనిత వ్యాధులపై అవగాహన కలిగించాలని, బోదకాల వ్యాధికి రాత్రి నిర్వహించే లార్వా సర్వేను చేపట్టాలని, సెంటినల్ సర్వేలో భాగంగా ప్రతి టీం 300 స్లైడ్స్ చొప్పున మొత్తం 6000 స్లైడ్స్ సేకరించా లని తెలిపారు. జిల్లా ఉపవైద్యాధికారులు వారి వారి ఆర్మూరు, బోధన్, నిజాంబాద్ డివిజన్ల వారీగా వైద్యాధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పి హెచ్ సి నోడల్ అధికారులు, సబ్ యూనిట్ అధికారులకు సమీక్ష సమావేశాలు నిర్వహించి కీటక జనీత వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ఏ ఇంటి వద్ద కూడా దోమల లార్వాలు కనిపించకుండా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కీటక జనీత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, అసిస్టెంట్ మలేరియా అధికారి అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారనికి తరలిరావాలి

● యూత్ కాంగ్రెస్ నాయకులు వేజెండ్ల సాయి కుమార్



**ఖమ్మం, ఫిబ్రవరి13(నినాదం న్యూస్):** నేడు గాంధీభవన్ నందు జరుగు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు కోరారు . ఖమ్మం నుండి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి , పీసీసీ అధ్యక్షులు , మంత్రులు , ఎమ్మెల్యేలు , సీనియర్ నాయకులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు . కావున ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వేజెండ్ల సాయి కుమార్ పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బోడెపూడి రాజా , ఖలీల్ , క్రాంతికుమార్ , నవాజ్ , బాణావత్ కోటేష్ , శ్రావణ్ , ఆర్కే నాయుడు , ఇజ్జగాని సత్యం , కాటబత్తిని ఆర్కే , వీర బత్తుల , వీరారెడ్డి , యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు దివ్యాంగులకు ఉచిత పరికరాలు అందజేత



**వైరా, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఐసిడిఎస్ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వేయవృద్ధులకు ఉచిత పరికరాల అవగాహన క్యాంపు శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వందలాదిమంది దివ్యాంగులు వృద్ధులకు వికలాంగులు హాజరై తమకు అవసరమైన పరికరాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి లయన్స్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. శిబిరానికి వచ్చిన దివ్యాంగులు వృద్ధులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధులకు చేయూతనందించేందుకు ఎలెంకో సంస్థ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరమైన పరికరాలు అందజేస్తామని తెలిపారు.

## శ్రీ శ్రీనివాస పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** మండల పరిధిలోని గండగులపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస పెట్రోల్ బంక్‌ను గురువారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను వినియోగదారులకు అందించాలని బంకు నిర్వాహకులకు సూచించారు. ఈ క్రమంలో కాసేపు వాహనదారులకు పంపుతో పెట్రోల్ నింపారు. అనంతరం రెడ్యాలపాడు గ్రామంలో మడివి నాగబాబు వెంకటలక్ష్మి దంపతుల కుమారుల పంచకట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలే

## ▪ కలెక్టర్ రాహుల్ శర్మ






**భూపాలపల్లి ఫిబ్రవరి 13, (నినాదంన్యూస్):** క్రమం తప్పకుండా విజిలెన్స్ కమిటి సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, డిఆర్డీఓ, మహిళా వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కెజిబివి పాఠశాలల సంక్షేమ శాఖల అధికారులు, పౌర సరఫరాల సంస్థ డిఎం, చౌక ధరల దుకాణాల అధ్యక్షుడు తదితరులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలాల్లో మధ్యాహ్న భోజన నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అధికారులు మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విద్యార్థులకు పరి శుభ్రమైన నాణ్యమైన భోజనం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా అక్రమ చర్యలు గమనించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అందుకు భాద్యత సంబంధిత శాఖల అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. కాటారం, భూపాలపల్లి డివిజన్లలో విజిలెన్స్ టీంలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విజిలెన్స్ టీంలు ప్రతి రెండు నెలలకు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువులు సరఫరాను పర్యవేక్షణ చేసేందుకు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని, అక్రమాలకు పాల్పడిన డీలర్లపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే బియ్యంలో నాణ్యతను పరిశీలించాలని, నాణ్యతలేని బియ్యాన్ని తిరస్కరించాలని ఆయన సూచించారు. సామాన్లు భద్రపరుచు స్టోర్ రూం, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. బియ్యం నిల్వ చేసే స్టోర్ లో ఎలుకలు, క్రిమి కీటకాలు దరిచేరకుండా జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ డిఎమ్ రాములు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఎస్టి గురుకుల పర్యవేక్షణ అధికారి జీవరత్నం, డీలర్ల సంగం ప్రెసిడెంట్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు కూలర్ అందజేత



**నర్సంపేట, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన గాదెగోని సదయ్య గౌడ్ జ్ఞాపకార్థం కుమారుడు సంధ్య - రాజు జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలకు గురువారం అందజేశారు. ఈ సందర్బంగా రాజుగౌడ్ మాట్లాడుతూ నాన్న సదయ్య మాకు మార్గదర్శకుల ఉపాధ్యాయులను గౌరవించి చక్కగా చదువుకోవా న్నారు. ప్రధానోపాధ్యాయులు జి హెచ్ఎం కొర్ర సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి పాఠశాలమంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు 25 వేల విలువగల వాటర్ కూలర్ ని రాజుగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్ కుమారులు వైబవ్ శ్రీనివాస్ గౌడ్, వైష్ణవ్ శ్రీ రామ్ గౌడ్, విక్రమ్, నవీన్, గణేష్, ఉపాధ్యాయులు రమేష్ కుమార్, ముదురు రమేష్, రవికుమార్, గోపాల్ రావు, బైక్స పతి, బుచ్చిరాములు, అభిదాత, బసం శైలజ, బాలశర్వాని, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

### -ఎంపీడీవో వెంకటేశ్వర్లు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 13, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో రాబోవు మండల ప్రాదేశిక నియోజకవర్గం జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ కొరకు రూపొందించిన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల నాయకులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదీనే పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను అన్ని గ్రామ పంచాయతీలలో ప్రకటించడం జరిగిందని వాటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే నేటి లోగా లిఖితపూర్వకంగా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని సూచించారు. అభ్యంతరాలను స్వీకరించి ఈనెల 15వ తేదీ వరకు ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మనోజ్, మాజీ అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి పాల్గొన్నారు.

## పేదలకు ప్రజలకు అండగా ఉంటాం

### -శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్

### -అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంగపేట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కనీస అవసరాలు తీర్చుకోలేని పేద ప్రజలకు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పర్యటించిన శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయి వీధిన పడ్డ గాందేర్ల సమ్మక్కను పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్ సమ్మక్కకు 25 కిలోల బియ్యాన్ని, 3 వేల రూపాయల నగదును అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వలబోజు నర్సింహా చారి అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యాన్ని 1500 రూపాయల నగదును అందించారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన అనంతుల వనమాల ఇంటికి వెళ్లి ఆమె కుమారుడు రవిని పరామర్శించారు. ఈ సందర్భంగా నాగ రమేష్ మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ తరపున వీలైనంత సహాయాన్ని ప్రతి పేద కుటుంబానికి అందిస్తామని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ స్థాపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాడిషా నవీన్ మహేష్ మండల సంతోష్ తిమ్మంపేట గ్రామస్థులు యాగ్గడి అర్జున్ పూసల నరసింహారావు జాడి రాంబాబు జీముడ నాగేష్ దుర్గం నరసింహారావు దీకొండ బాబు పూజారి సతీష్ దుర్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

### -పులి సరోత్తమ్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల కేంద్రంలో మహబూబాద్ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఉమ్మడి ఖమ్మం,వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరొత్తం రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్,కాంగ్రెస్ కనీసం అభ్యర్థిని కూడ పెట్టకుండా ఓటమిని అంగీకరించారు అని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పి.ఆర్.సి., టి.ఎ.డి. ఎ. లను పెంచుతామని అని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మోసం చేసింది అని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడ ఇవ్వకుండా పదవి విరమణ వయసును పెంచి నిరుద్యోగా యువతకు ప్రభుత్వం ఉద్యోగం రాకుండ చేయాలని ఆలోచిస్తుంది అని అన్నారు. ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వానికి తమ ఓటుతో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 317 జీవో తీసుకువచ్చి ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తే ఆరోజు ఉపాధ్యాయుల పక్షాన నిలబడి కొట్లాడింది. భారతీయ జనతా పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి,నియోజకవర్గ ప్రబారి యాప సీతయ్య,జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ లక్ష్మణ్ నాయక్,నియోజకవర్గం ఎన్నికల కన్వీనర్ ధర్మారపు వెంకన్న,చీకటి మహేష్,కాంతమ్మ, పెంటయ్య, మండల అధ్యక్షులు భరత్,వేణు, మంగమ్మ,దేవా,గణేష్,గంగాధర్ , సీనియర్ నాయకులు లక్ష్మణ్, నవీన్, భాస్కర్,హరికృష్ణ, హుస్సేన్, లక్ష్మీనారాయణ వ్యాస్,రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా పై నిరంతర పర్యవేక్షణ

### -జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



**మంగపేట, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్) :** ఇసుక రవాణాపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఇసుక రీచ్ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్ అన్నారు. గురువారం మండలానికి వచ్చిన ఆయన ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్ సూరితో కలిసి మండలంలోని రాజుపేట, కత్తి గూడెం ఇసుక క్వారీలను తనిఖీ చేశారు. క్వారీలోని ఇసుక నిల్వలపై ఆరా తీసి వారి ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించారు. క్వారీ నిర్వాహకులు గాని సిబ్బంది గాని ఎటువంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడు, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యస్థానం లాంటి తప్పుడు సమాచారంతో ఇసుక రవాణా చేసి చట్టాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

### లంబాడ జాతి అభ్యున్నతి కోసం

## గిరిజన జర్నలిస్టులు ఏకమై పని చేయాలి



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 13(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లాలో డాక్టర్ సురేందర్ నాయక్,డాక్టర్ రజిత నాయక్,సేవాలాల్ సేన,తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహాన్ ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాద్ జిల్లా వెనుకబడిన గిరిజన జిల్లా కావున గిరిజన విలేకరులు సమాజం పట్ల బాధ్యతతో ముందుకు ఎదుగుతూ సంత్ సేవాలాల్ అడుగుజాడలో నడుచుకుంటూ గిరిజన జాతి అభివృద్ధి కోసం తమ వంతు పాత్రను పోషించాలన్నారు... వైద్య రంగంలో గిరిజనులకు సేవలను అందజేస్తున్నామని,అలాగే గిరిజన విలేకరులకు మా అండదండాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిపై జర్నలిస్టులు ఉక్కుపాదం మోపాలని గిరిజన జర్నలిస్టులకు ఎలాంటి అన్యాయం జరిగిన రాష్ట్రం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందించాలని చెప్పడం జరిగింది. అలాగే తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి నేనున్నాను మీకు అని ముందుకొచ్చి తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా క్యాలెండర్ ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన డాక్టర్ సురేందర్ నాయక్ కు ధన్యవాదాలు తెలపడం జరిగింది. అలాగే సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని వారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు గాని సహాయ సహకారాలు గాని జర్నలిస్టులపై ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు సురేందర్ నాయక్ ,దంత వైద్యురాలు రజిత నాయక్ ,సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్ ,నందు నాయక్, తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా నాయకులు మనోహర్ చౌహాన్,టి టి డబ్ల్యూ జె ఏ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్ ,సంయుక్త కార్యదర్శి సీతారాం,కోశాధికారి నరేందర్, టిటిడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మూడవత్ఏ రవి నాయక్, ఎస్టీవీ శ్రీనివాస్,రాజేందర్ నాయక్,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మిరప సాగులో మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 13, ( నినాదం న్యూస్):** మిరప సాగులో మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించి రైతులు లాభాలు పొందవచ్చు అని కలష్ సీడ్స్ ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి శివారులో కలష్ సీడ్స్ కంపెనీ -919 టమాటో వరంగల్ చాపట మిర్చి రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వాతావరణపరిస్థితులను, తెగుళ్లను తట్టుకునే మేలైన విత్తనాలను ఎంచుకొని సాగు చేస్తే అధిక దిగుబడితోపాటు లాభాలను అర్జించవచ్చని ఆయన తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని మార్కెట్లో కూడా అధిక ధర పలుకుతుందని వివరించారు. రైతు కోరిపల్లి తిరుపతిరావు సాగుచేసిన మిరప పంటను రైతులకు చూపించి సాగు విధానంపై మెలకువలు నేర్పారు. అనంతరం రైతు తిరుపతిరావుకు సన్మానం చేసి బహుమతిని అందజేశారు. డిస్ట్రిబ్యూటర్లు రాజమొగిలి, కదార్ల శంకర్, విత్తన డీలర్లు,ఎస్ఓ రాజు సుమారు 250 మంది రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలే

### - జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు




**భూపాలపల్లి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్ ):** గ్రామ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణలో ఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారుల విధులు చాలా కీలకమని జిల్లా పంచాయతి అధికారి నారాయణ రావు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి, కాటారం డివిజన్లకు సంబంధించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మాస్టర్ ట్రైనర్లచే ఆర్వోలు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆర్వో, ఏఆర్వోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అపుడే ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించగలరని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల విధులు చాలా కీలకమని, ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసిన రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు ప్రక్రియలో సమయ పాలన పాటించాలని, నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో తప్పనిసరిగా గోడ గడియారం ఏర్పాటు చేయాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి రోజు వారి రిపోర్టును పంపించాలని స్పష్టంచేశారు. వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయించాలని అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా పక్కాగా వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని ఆర్ఓ డైరీలో వ్రాయాలని తెలిపారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం డివిజన్లకు సంబంధించిన ఆర్వోలు, సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాల నివారణ



**చింతపల్లి, ఫిబ్రవరి 13 ( నినాదం న్యూస్) :** దీర్ఘకాలిక రోగాల నివారణకు ఆయుర్వేద వైద్యం ఎంతో శ్రేయస్కరమని డాక్టర్ ఇందిర అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో గురువారం రోగులను పరీక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో ఎలాంటి రోగాలను సైతం నివారించవచ్చని అన్నారు. శిబిరాన్ని సందర్శించిన ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య మాట్లాడుతూ ప్రతి మాసంలో ఒక గురువారం ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ఆలయానికి వస్తున్న అవసరమైన భక్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా, ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

## అబయాంజనేయ వార్షికోత్సవంలో పాల్గొన్న పెద్ది



**నర్సంపేట, ఫిబ్రవరి 13(నినాదం ):** నర్సంపేట డివిజన్ ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన 8వ వార్షికోత్సవ పూజా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని విగ్రహ దాత కొంతం అరుణ - శ్రీనివాస్ రెడ్డి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా ఓసీడిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ ఛైర్మెన్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచ్లు,ఎంపిటిసి లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి షిర్డీ సాయిబాబా భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహాల మధ్య బాబా పల్లకిని సాయి భక్తులు భుజాన వేసుకుని పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. షిర్డీ సాయిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని ఈ ప్రాంత భక్తుల ప్రగాఢ నమ్మకం. దీంతో గురువారం ఎడ్లపల్లి షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణం సాయి నామస్మరణతో మార్మోగింది. ఈ వేడుకల్లో ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించాలి




**చింతపల్లి, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్స్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్స్ జిల్లా అధికారి డిప్యూటీ డైరెక్టర్ గురు ప్రసాద్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలు ప్రారంభించిన నాటినుంచి కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అంజయ్య ,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆశ్రని , ఎస్ఎఫ్ఐడివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్,నేరల్లపల్లి జై చరణ్, గణేష్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాపై పోలీస్ ఉక్కుపాదం

- రాచకొండ కమిషనరేట్ పరిధిలో
స్పెషల్ డ్రైవ్ విధించి 71 కేసులు నమోదు..







**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి13(నినాదం న్యూస్):** అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో రాచకొండ పోలీసులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో. రెండవ రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో నమోదయిన కేసుల సంఖ్య 71 కి చేరుకుంది. ఎల్బీనగర్ జోన్ - 26 కేసులు, మల్కాజిగిరి జోన్ - 23 కేసులు, యాదాద్రి- భువనగిరి జోన్ - 10 కేసులు, మహేశ్వరం జోన్ - 12 కేసులు.. ఇలా నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షల 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు, 5 టిప్పర్లు, ఒక మినీ వ్యాన్ 8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో బన్సల్ కాలేజ్ రికార్డుల ప్రభంజనం




**చేవెళ్ల, ఫిబ్రవరి13(నినాదం న్యూస్):** జేఈఈ మెయిన్స్ లాంటి కఠిన తరమైన పరీక్షలో బన్సల్ క్లాసెస్ విద్యార్థులు సరికొత్త రికార్డులు సృష్టించారు. ఇటీవల విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో హైదరాబాద్ బన్సర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు వారిలో వేదాంత్ సరోఫ్ 99.84%, వైభవ్ శివాలె 99.71%, అరూప్ సర్కార్ 99.21%, చింతపట్ల విశాల్ బాబు 96.5%, ఉత్తీర్ణత సాధించి, టాపర్ గా నిలిచారు.ఈ సందర్భంగా బన్సల్ కాలేజీ బృందం సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో భాగంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చి కళాశాల యాజమాన్యం ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నల్లగోని రమేష్ మాట్లాడుతూ, తాము నాణ్యత గల విద్యతోపాటు ఒత్తిడి లేని విద్యను అందించడంలో ఎల్లప్పుడూ తాము ముందంజలో ఉంటామని ఈ జె ఈ ఈ ఫలితాలు నిదర్శనం అని చెప్పారు. ఉత్తమమైన ఇంజనీర్లను మరియు డాక్టర్లను, మన దేశానికి అందించే ఏకైక సంస్థ బన్సల్ క్లాసెస్ హైదరాబాద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జీఎం శ్రీ మామిడి నరేష్ రెడ్డి, డీన్ శ్వేతా నాయుడు, ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ పనులకు శంకుస్థాపన



**జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుమ్మరిదల మండలం అనంతారం గ్రామంలో పోచమ్మ దేవాలయ నూతన శంకుస్థాపన శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి కరకములములచే శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. దేవాలయ నిర్మాణ దాత చిమ్ముల లలిత నరసింహారెడ్డి కుమారులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి వారి ఆర్థిక సహాయంతో దేవాలయ నిర్మాణం ప్రారంభమైంది. వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు తలారి భాస్కర్ భాస్కర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి గోపాల్ యాదిరెడ్డి రవీందర్ రెడ్డి సూర్యనారాయణ చక్రపాణి గోపాల్ రమణ దయాకర్ రెడ్డి బాల్ రెడ్డి శ్రీనివాస్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిభావంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ఆహ్వానం




**మహేశ్వరం, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం చార్మినార్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్‌కు మర్యాదపూర్వకంగా కలిసి రవీంద్ర నాయక్ నగర్ కాలనీ అధ్యక్షులు విస్లావత్ కృష్ణ నాయక్, రామ్ కుమార్, గౌతమ్ నాయక్, మహేష్, శ్రీను నాయకులతో శుభాకాంక్షలు తెలుపుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంజారా సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం అత్యంత వైభవంగా భోగ్ బండార్ పూజ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా జోనల్ కమిషనర్‌కు కోరారు. 10 గంటలకు భక్తులు అభిమానులు నాయకులు పూజ కార్యక్రమానికి హాజరుకావాలని పేర్కొన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు, బంజారా స్నేహితులు బంధువులు కలిసి విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

## మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి కుటుంబసభ్యుల చెంతకు..



**మహేశ్వరం, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** హైదరాబాద్,నాంపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలో మతిస్థిమితం సరిగ్గాలేక మాసినబట్టలతో, పెరిగిన జుట్టు,గడ్డంతో ఏదో ఆలోచిస్తూ దిగలుగా కూర్చున్న వ్యక్తి కనిపించడంతో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామం పరిధిలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో అతనిని చేరదీసి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించడం జరిగింది.కొన్ని రోజుల తర్వాత అతని గురించి వివరాలు కనుగొనగా తన పేరు అజి అబ్రహం షాజీ అని చెప్పడం జరిగింది.అతనికి పునర్జన్మ కల్పించి ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో వైద్యం అందించాము.అలాగే ఆధార్ కార్డు తీయించే ప్రయత్నం చేయగా అతనికి ఇంతకు ముందు ఆధార్ కార్డు ఉండడంతో ఫింగర్ ప్రింట్ ద్వారా అతని అడ్రస్ కనుక్కోగలిగాము. ఆధార్ కార్డులో ఉన్న మొబైల్ నెంబర్ కు కాల్ చేసి తన కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో అతని తల్లి రెజిని అబ్రహం ఆశ్రమానికి వచ్చి తన కుమారుడిని చూసి బోరున ఏడ్చారు.సంవత్సరం నుండి తన కుమారుడి ఆచూకీ కోసం చేయని ప్రయత్నం లేదని తన కుమారుడిని మళ్ళీ చూస్తామనుకోలేదని అన్నారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వెంకటేష్ గారి సమక్షంలో అజి అబ్రహం షాజీని తన కుటుంబసభ్యులకు అప్పగించడం జరిగింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వెంకటేష్ గారు మాట్లాడుతూ పోలీస్ వారు చేయాల్సిన పనిని తన భుజాల పైన వేసుకుని మాకు ఎంతగానో సహకరిస్తూ, వందల మంది అభాగ్యులను చేరదీసి తన కుటుంబాల చెంతకు చేర్చిన గొప్ప ఘనత కలిగిన వ్యక్తి గట్టు గిరి అని కొనియాడారు. మాతృదేవోభవ ఆశ్రమం ఇలాగే గొప్ప గొప్ప కార్యక్రమాలు చేయాలనీ,మా పోలీస్ వారి పూర్తి సహకారం ఆశ్రమానికి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి, ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వెంకటేష్ ,అజి అబ్రహం షాజీ, రెజిని అబ్రహం మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతనంగా ఏర్పడిన చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపి సంఘం అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. సంఘంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉంటూ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు ఎడుకుల కృష్ణమూర్తి గుప్త, గౌరవ అధ్యక్షులు గోపన్న మురళీకృష్ణ గుప్త, అధ్యక్షులు జూలూరి విజయ గుప్త, కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్త, కోశాధికారి కృష్ణ కుమార్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ జూలూరి వీరేందర్ గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముడికి సిద్ది రాములు గుప్త, కార్యవర్గ సభ్యులు ఎర్రం రమేష్ గుప్త, ఎర్రం రాజయ్య గుప్త, సత్యప్రసాద్ గుప్తా, భద్రయ్య గుప్త, శ్యామల రాజు గుప్త, శ్రీరాములు రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ సంస్కృతిని విడనాడి, భారతీయ సంస్కృతిని కాపాడాలి

- బజరంగ్ దళ్, సంయోజక్ దాగా అనిల్ ముదిరాజ్ రాజ్



**చేవెళ్ల, ఫిబ్రవరి13(నినాదం న్యూస్):** విదేశీ సంస్కృతిని విడనాడాలని హిందూ సంస్కృతిని కాపాడాలి నిజమైన ప్రేమికులకు ప్రత్యేకంగా ఒక రోజు అంటూ ఏమీ ఉండదు. చేవెళ్ల బజరంగ్ దళ్ మండల సంయోజక్ దాగా అనిల్ కుమార్ ముదిరాజ్ అన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం ప్రతినిదితో మాట్లాడుతూ విదేశీ సంస్కృతి విడనడాలి అని నిజమైన ప్రేమికులకు ఒక ఒకరోజు అంటూ ఉండదని అని నకిలీ ప్రేమను ప్రోత్సహించే వాలెంటెన్స్ డే ను అడ్డుకొని తీరుతామని బజరంగ్ దళ్ చేవెళ్ల మండల సంయోజక్ దాగా అనీల్ కుమార్ ముదిరాజ్ స%శీ%యోజక్ కె గణేష్ యాదవ్ పేర్కొన్నారు. విదేశీ విష సంస్కృతిని వీడనాడి భారతీయ విలువలో సంస్కృతిని సంప్రదాయాలను పరిరక్షిస్తామని పేర్కొన్నారు ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రేమ పేరుతో అశ్లీలతను పెంపొందించి విదేశీ సంస్కృతిని బలవంతంగా రుద్దుతున్న కార్పోరేట్ శక్తుల కుట్రలకు బలి కావద్దని యువతకు సూచించారు. ఫిబ్రవరి 14 అనేది ప్రేమికుల రోజు కాదని అమరవీరుల సంస్కరణ దినం అని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డిఎమ్‌హెచ్ఓ)గా డాక్టర్ సి ఉమా గౌరీ పదవి బాధ్యతల్లో నియమితులైనారు. ఈ సందర్భంగా గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రుతో ఆమె సమావేశమయ్యారు.

*- మేడ్చల్ ప్రతినిధి,*
*ఫిబ్రవరి13 (నినాదం న్యూస్)*



## కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్ కు శు భాకాంక్షలు తెలుపుతూ విధి నిర్వహణలో ప్రజలకు, కొంపల్లి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంధాలయ బడ్జెట్



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి13,(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2025-26వార్షిక బడ్జెట్ ను చైర్మన్ బొంగునూరి శ్రీ.నివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రవేశ పెట్టడం జరిగినది.ఇందులో ప్రధానంగా గ్రంథాలయాల్లో మున్సిపాలిటీలలో 14 శాఖా గ్రంథాలయాల మంజూరి గురించి, గ్రంథాలయ పన్ను 4 కోట్లు వసూలు చేయుటకు ప్రస్తుతం ఉన్న శాఖా గ్రంథాలయాల్లో మౌలిక వసతులు కల్పించడం భవన నిర్మాణం నిమిత్తం 15 కోట్లు కేటాయించడం జరిగినది. ప్రతి మున్సిపాలిటీ లలో 5పఠన కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా ఇందుకు గాను కోటి రూపాయలు కేటాయించడం జరిగింది. ఇంకను వివిధ పద్దులు కలిపి 20 కోట్ల 88 లక్షల వార్షిక బడ్జెట్ ను రూ. 15 లక్షల 88 వేలు మిగులు తో ఆమోదించుచు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ కు పంపడం జరిగినది. ఈ కార్యక్రమములో సభ్యులు కార్యదర్శి పి. సురేష్ బాబు పాల్గొనడం జరిగింది.

## ఐఐటి జేఈఈ మెయిన్స్‌లో ఇష్టా విద్యార్థుల విజయకేతనం

- నిష్ణాతులైన అధ్యాపకుల బోధనతో విద్యార్థుల లక్ష్యసాధన
- ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట



**జిన్నారం/పటాన్‌చెరు, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)** ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షలలో ఐఐటి లక్ష్యము ఆశయ సాధనలో ఇష్టా విద్యార్థులు ఒత్తిడి లేని అధ్యయనంతో మంచి ఫలితాలు సాధించారు. నిష్ణాతులైన అధ్యాపకుల బోధన విద్యార్థుల కృషి లక్ష్యసాధన మార్గాన్ని సఫలీకృతం చేసింది. ఐఐటి జేఈఈ మెయిన్స్ లో అసాధ్య మేటిగా నిలుస్తు ఇష్టా విద్య సంస్థలు ప్రత్యేకతను చాటుకుంది. ఈ సందర్భంగా 99.17% సాధించిన పి.కార్తీక్ ఇష్టా గ్రూప్ సంస్థల చైర్మన్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం కే.కార్తీక్, వినోద్ క్రమశిక్షణ పాటించి ప్రేమ్ కుమార్ పుష్పగుచ్ఛాలు, శాలువలతో సత్కరించి అభినందించారు. క్రమశిక్షణ పాటించి సన్మార్గంలో ప్రవర్తిస్తూ నిరంతర విజ్ఞానాన్ని సంపూర్ణంగా నేర్చుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని భావి నిర్మాణానికి మార్గదర్శకం కావాలని హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉత్తమ ఫలితాన్ని సాధించిన కార్తీక్ ఆనందోత్సవంగా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఇష్టాలో నా ముందు సీనియర్ విద్యార్థుల పట్టుదల కాలేజీలో బోధిస్తున్న పాఠ్యాంశాలు ఇస్తున్న శిక్షణ శాస్త్రీయ వాస్తవికత ప్రశ్నించే తత్వముతో ఒత్తిడి లేని అధ్యయనం ఆటలు పాటలు సాంస్కృతిక కళా నైపుణ్యాలు విద్యార్థుల జిజ్ఞాస కాలేజీలో చేరడాన్ని ఆసక్తి చూపించి ఐఐటీ జేఈఈ మెయిన్స్ లో మంచి ఫలితాన్ని సాధించడానికి మార్గం చూపించిందని అందుకు ఇష్టా గ్రూప్ సంస్థల అన్నింటికీ విజ్ఞాన వందనాలు తెలియజేస్తున్నానని ఆనంద భాష్పాల సంతోషాన్ని తెలియజేశారు.

## ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సమస్యలపై ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పలు శుభకార్యాలు, వివాహ వేడుకలు, జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.


## రామేశ్వరం బండలో అక్రమ నిర్మాణాలు



**జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తే.. నోటీసులు ఇచ్చి నేలమట్టం చేస్తాం..ఇది అధికార యంత్రాంగం చెప్పే మాట.. కానీ ఆ మాటలు..చేతల వరకు రావడం లేదు. 'మూటలు' అందితే చాలు.. అక్రమమైనా.. సక్రమమైపోతున్నాయి. పటాన్ చెరు రామేశ్వరం బండలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే..నోటీసులు ఇవ్వడం.. పని ఆపడం చేస్తున్నా.. చర్యల విషయాన్ని వచ్చే సరికి పంచాయితీ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇక్కడ సీన్ కట్ చేస్తే.. అయిన భవనంలో యజమాని మిగిలిన పనులన్నీ చకచకా కానిచేస్తున్నాడు. ఈ వ్యవహారంలో 'చేతివాటం' గట్టిగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ప్రజా శ్రేయస్సే లక్ష్యం

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలు,వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం, ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానన్నారు. నియోజవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఇది ప్రజా పాలన ప్రభుత్వం, ప్రజల మేలుకోరే ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చింతకుంటలో పర్యటించిన కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్

- పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించిన కమిషనర్
- పరిశుభ్రత పనులపై పారిశుధ్య అధికారులు సిబ్బందికి ఆదేశాలు
- పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలని సూచన



**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్) :** నగరపాలక సంస్థ లో విలీనం చెందిన చింతకుంట గ్రామంలో పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్యంలో భాగంగా మంగళవారం రోజు చింతకుంట విలీన గ్రామంలో పర్యటించారు. పలు కాలనీల్లో పర్యటించి... ప్రాంత పరిశుభ్రతను పరిశీలించారు. ఒపెన్ డ్రైనేజీలను తనిఖీ చేసి.పారిశుధ్య అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.,విలీన గ్రామాల్లో పారిశుధ్య పనులను మరింత మెరుగు పరిచి సంబంధిత గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రోజు పిన్ పాయింట్ పద్దతిని అమలు చేసి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. ప్రతి రోజు ఉదయం కార్మికుల హాజరును బయోమెట్రిక్ పద్దతిలో సేకరించాలన్నారు. జవానులు, వార్డు ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు ప్రతి రోజు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. కాలనీల్లో పర్యటిస్తూ... అపరిశుభ్ర ప్రాంతాలను గుర్తించి... కార్మికులతో శుభ్రం చేయించాలన్నారు. ప్రతి రోజు డ్రైనేజీలలో సిల్టును తొలగించడంతో పాటు చుట్టు ఉన్న కలుపు మొక్కలు, చెత్తను తొలగించాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో చెత్తను ఎవరు వేయకుండ ప్రత్యేక చర్యలు తీస్కోవాలని కోరారు. పరిశుభ్రత విషయంలో స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోజు చెత్త వాహనాల ద్వారా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి అందించేలా ప్రజలకు అవగాహన చెయ్యాలని... చెత్తను వేరు చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాదవ్, పారిశుధ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని
# ఎమ్మెల్సీగా గెలిపించండి

- శాతవాహన యూనివర్సిటీ వాకర్స్‌ను ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.స్థానిక నాయకులతో కలిసి ఉదయం శాతవాహన యూనివర్సిటీ లో వాకర్స్ ను ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజన్ ఉన్న నేత అని ఉద్యోగాల కల్పన విషయంలో గాని ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం గాని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించే నాయకుడని అన్నారు. ఇప్పటికే ఒక్క సంవత్సరంలో యాభై ఆరు వేల ఉద్యోగాలు భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఓటు వేయాల్సిందిగా ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్,మల్లికార్జున్,అస్తపురం తిరుమల,ఊరడి లత,రజితా రెడ్డి,జ్యోతి రెడ్డి,మహాలక్ష్మి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జక్కుల, మల్లేశం, సుదర్శన్, నర్సింగం,శ్యాం సుందర్,మ్యాకల నర్సయ్య,అంజన్ కుమార్ పాల్గొన్నారు.

## తాత్కాలికంగా సీసీఐ పత్తి
# కొనుగోళ్లు నిలిపివేత

- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న




**జమ్మికుంట, ఫిబ్రవరి12 (నినాదం న్యూస్) :** ఆధార్ సర్వర్ డౌన్ అయిన కారణంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి రైతులు వారు పండించిన పత్తిని మార్కెట్ యార్డుకు గాని సీసీఐ నోటిఫైడ్ చేసిన జిన్నింగ్ మిల్లులకు గాని తీసుకురావద్దని ఆమె తెలిపారు. ఆధార్ సర్వర్ పునరుద్ధరణ అయిన తర్వాత ఎప్పుడు కొనుగోళ్లు ప్రారంభిస్తాము అనేది పత్రికా ముఖంగా రైతులకు తెలియజేస్తామని తెలిపారు.రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె సూచించారు.

# శ్రీరామచంద్ర నీకు దిక్కెవరయ్యా..

- జాతర సమీపిస్తున్న ఖరారు కానీ పలకవర్గం
- ఇన్‌చార్జ్ ఈవోతో అభివృద్ధికి ఆటంకం
- శ్రీరామనవమికి ప్రభుత్వ అధికారులే దిక్కు
- ఆశావాహుల్లో రోజురోజుకు పెరుగుతున్న నిరాశ





**జమ్మికుంట, ఫిబ్రవరి13 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ప్రధాన దేవాలయానికి రక్షణ కరువైంది. ఒకవైపు గత మూడు సంవత్సరాలుగా ఆలయానికి పాలకవర్గాన్ని ప్రకటించకపోవడంతో అభివృద్ధి విషయంలో దేవాలయం వెనుకబడిపోతుంది. కరీంనగర్ జిల్లాలోని ఉన్న ఒకే ఒక అతిపెద్ద దేవాలయం ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం. అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఈ దేవాలయానికి భద్రాచలం తరువాత అంత ఘనంగా ఇక్కడ శ్రీరామనవమి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది. కొన్ని కారణాల వల్ల గత ప్రభుత్వంలో గత ప్రభుత్వంలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవడంతో అధికారులే శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లంతకుంట దేవస్థానం దశ తిరుగుతుందని అందరు భావించారు. గత సంవత్సర కాలంగా పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవడంతో దానిపై ఆశ పెట్టుకున్న స్థానిక కాంగ్రెస్ నేతలు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని ఎదురు చూస్తే నిరాశ మిగిలిందని పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం జరగడం లేదని ఆశావాహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తప్పు ఎక్కడ జరిగిందో తెలియదు కానీ గత మూడు సంవత్సరాలుగా పాలకవర్గం లేకుండానే శ్రీరామ నవమి ఉత్సవాలు అధికారులు జరిపిస్తున్నారు.

**రక్షణ కరువైన రాములోరి ఆలయం..**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గల పాత తలుపులను పక్కనపెట్టి దాతల సహకారంతో నూతన తలుపులను చేయించి ఆలయాన్ని మరమ్మత్తులు చేశారు. ప్రతి ఏటా ఉత్సవమూర్తులను ఆ దేవాలయంలో ఉంచడం ఆనవాయితీగా వస్తుంది. దీనికి తోడు ఆ దేవాలయ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో పాటు తలుపులు కూడా తయారైనప్పటికీ నేటికీ వాటిని బిగించకపోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాములూరి గుడికి రక్షణ కరువైందని పలుమార్లు స్థానికులు ఆలయ కార్య నిర్వహణ అధికారికి తెలియజేసినప్పటికీ దేవాలయానికి తలుపులు ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దేవాలయానికి కావలసిన ఆలయ తలుపులు పూర్తి అయినప్పటికీ ఎందుకు వాటిని బిగించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే బ్రహ్మోత్సవాల లోపు ఆలయ తలుపులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

# ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించడం ఆపాలి

- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్



**కరీంనగర్, ఫిబ్రవరి13 (నినాదం న్యూస్) :** అధిక పీసులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్ యజమానులపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలి. రాష్ట్ర విద్యాశాఖ నుండి ఇంటర్ బోర్డు నుండి ఎలాంటి నోటిఫికేషన్ రాకముందే 2025-2026 కు సంబంధించిన అడ్మిషన్లు తీసుకున్నటువంటి ప్రైవేటు స్కూల్ యాజమాన్యులపై. ఇంటర్ కాలేజ్ యాజమాన్యులపై క్రిమినల్ కేసు పెట్టాలి. జైలుకు పంపాలి.. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలో రిపబ్లికన్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు స్కూల్స్ ఇంటర్ యజమానులు పరీక్షలు దగ్గర అవుతున్న సందర్భంగా విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వడానికి ముందే విద్యార్థులను మానసికంగా వేధిస్తూ వారి తల్లిదండ్రుల దగ్గర నుండి భారీ డబ్బులు గుంజుకుంటున్నారని ఆరోపించారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు అవినీతిమత్తులో ఉంటున్నారని. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఫీజుల పేరుతో వేధిస్తున్న ప్రైవేటు కళాశాల మరియు ప్రైవేట్. స్కూల్ పై స్కూల్ యజమానులపై. కాలేజీ యాజమాన్యపై విచారణ చేయించి స్కూల్లను. కాలేజీలను సీజ్ చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థి, తల్లిదండ్రులను ఫీజుల పేరుతో వేధిస్తున్నటువంటి స్కూల్స్ . కాలేజీ యజమానులపై విద్య శాఖ చట్టం ప్రకారం క్రింద కేసులు. పెట్టి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు లేకుంటే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ హెచ్చరించారు.ఈ సమావేశంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్.పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా. తెలంగాణ లేబర్ యూనియన్ మంచిర్యాల జిల్లా జైపూర్ జిల్లా మండలాధ్యక్షులు పెద్దెళ్ల చంద్రకాంత్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం
- నష్టపరిహారం అందించాలి : రైతు దాట్ల మల్లయ్య



**జమ్మికుంట, ఫిబ్రవరి13 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం కొండపాక గ్రామంలో విద్యుత్ షాక్ తో దాట్ల మల్లయ్య అనే రైతు ఎద్దు మృతి చెందింది. మండలం లోని కొండపాక గ్రామంలో విద్యుత్ షాక్ తో రైతుకు చెందిన ఎద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాట్ల మల్లయ్య ఇటీవలనే 70000 వెచ్చించి వ్యవసాయం కోసం ఎద్దును కొనుగోలు చేశారు . గురువారం తన పొలం వద్ద ఆ ఎద్దును మేతకు వదలగా సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద గడ్డిమేస్తూ విద్యుత్ తీగలు తగిలి సంఘటన స్థలంలోనే మృతి చెందింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలని గతంలో రైతులు అధికారులను కోరినా కూడావారుపట్టించుకోకపోవడంతోనే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి చెందినందున తమకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు దాట్ల మల్లయ్య విజ్ఞప్తి చేశారు .ఇప్పటికైనా వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లకు చుట్టూ కంచ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని కొండపాక రైతులు కోరుతున్నారు.

# ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**వెల్గటూర్,ఫిబ్రవరి13(నినాదం న్యూస్):** మండలంలోని స్థంభంపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.గురువారం స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీవారి అమ్మవారి విగ్రహాలను రథం పై ఉంచి వేదపండితుల మంత్రోత్సవం నడుమ స్వామి వార్లను సుదూర ప్రాంతాలనుండి వేలాదిమంది భక్తులు వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు.రథ యాత్ర ఆధ్యాంతం భక్తులు గోవిందా...గోవిందా అనే నామ స్మరణతో మారుమోగింది.రథ యాత్ర లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.అలాగే సి ఐ రాం నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఉమాసాగర్,పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మోటార్ సైకిల్ దొంగల అరెస్టు

**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్) :** ఫిర్యాది వాస తిరుపతి నివాసం సుభాష్ నగర్ కరీంనగర్ గత సంవత్సరం అక్టోబర్ 10 న మధ్యాహ్నం తన తోటి ఉద్యోగిని రైల్వే స్టేషన్లో ట్రైన్ ఎక్కించడానికి వెళ్లి తన మోటార్ సైకిల్ రైల్వే స్టేషన్ నందు పార్కింగ్ ప్లేస్ లో నిలిపి తన స్నేహితుడిని ట్రైన్ ఎక్కించి తిరిగి వచ్చి చూసేసరికి తన మోటార్ సైకిల్ గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగింది. విచారణలో భాగంగా సిఐ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఏరియాలో చుట్టుపక్కల ప్రాంతాలలో పకడ్బందీగా నిఘా పెట్టి విస్తృత తనిఖీలు చేస్తుండగా గురువారంనాడు సుమారు ఎనిమిది గంటలకు మెట్ పల్లికి చెందిన నిందితులు షేక్ మదర్ 27 పవన్ కుమార్ 35 అనువారు దొంగలించిన మోటార్ తో సైకిల్ తో సహా, మరో మోటార్ సైకిల్ దొంగతనం చేయుటకు రైల్వే స్టేషన్ కి వస్తూ అపోలో రిచ్ హాస్పటల్ వద్ద వాహన తనిఖీల్లో దొరికినారు. వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు.

# టీబి రహిత భారత్‌లో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలి

- డీటీసీవో రవీందర్ రెడ్డి




**జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :** భారత ప్రభుత్వం చేపట్టిన టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని టీబి ముక్త్ గ్రామపంచాయతీ/మున్సిపాలిటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో నిక్షయ్ షివిల్ కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో టిబి లక్షణాలు ఉన్నవారికి ఆధునిక యంత్రం ట్రునాట్ మిషన్ ద్వారా టిబి పరీక్షలు నిర్వహించారు. అవసరమయిన వారికి ఎక్స్ రే లు తీశారు. జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలలో ఎక్కువగా దుమ్ము, ధూళి, పొగ ఉన్న ప్రాంతాలలో పని చేయాల్సి వస్తుంది కనుక టిబి వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలు చేయించుకోవాలని టిబి రహిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి,వావివాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందన, డాక్టర్ కార్తిక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్లు రత్నకుమారి, అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్,మెప్మా ఎడిఎంసీ మానస, పిపియం కో ఆర్డినేటర్ అశోక్ ఆరోగ్యశాఖ సిబ్బంది రాధా,నరేందర్ ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ గణిత ఒలింపియాడ్‌లో మొదటి ర్యాంకులు
# కైవసం చేసుకున్న పారమిత విద్యార్థులు



**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్) :** ఇటీవల శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, రెండవ లెవల్ లో నిర్వహించిన ఒలింపియాడ్ లో ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి మొదటి,రెండవ మూడవ, నాల్గవ ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు.రాష్ట్రస్థాయిలో అవార్డులు గెలుపొందిన విద్యార్థులలో 9 వ తరగతి కి చెందిన సి. హెచ్.వెంకట మోక్షిత్,కె.అగస్త్య, 8 వ తరగతి కి చెందిన సి. హెచ్. కశ్యప్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు, 8 వ తరగతి కి చెందిన జె.సాయిరిశిత్, 7 వ తరగతి కి చెందిన బి.సంహిత్ రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, 9 వ తరగతి కి చెందిన హార్దిక్ గోయల్ రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు, 8 వ తరగతి కి చెందిన టి.మన్విత్ రావు రాష్ట్రస్థాయిలో 4 వ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వియుయం. ప్రసాద్, టి.యస్.వి. రమణ,వినోద్ రావు, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ , గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల
# పరిష్కారానికి కృషి చేస్తా

- పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం న్యూస్) :** జగిత్యాల జిల్లా కేంద్రం కోరుట్ల ,మెట్టుపల్లిలో ప్రచారం నిర్వహించిన పట్టబద్రులు ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మెట్టుపల్లిలోని కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి మెట్టుపల్లి పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి న్యాయవాదుల సమస్య అయినటువంటి 41 సీఆర్పీసీ చట్టంలో సవరణ చేసేందుకు కృషి చేస్తానని జూనియర్ లాయర్స్ కి స్టైఫండ్ వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. అసంఘటితముగా ఉన్న అన్ని రంగాల ప్రైవేటు ఉద్యోగుల కార్మికులందరికీ హెల్త్ కార్డులో ఇప్పించుటకు కృషి చేస్తానని అన్నారు.అన్ని రంగాలలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తినని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల అభ్యున్నతి కొరకు ప్రతి మండల కేంద్రాలలో రిసోర్సెస్ సెంటర్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పించుటకు కృషి చేస్తానని అన్నారు.



# పత్తికి గిట్టుబాటు ధర లేక రైతుల ఆందోళన

- రైతు సమస్యలపై అధికారులతో సమీక్ష
- వ్యాపారులు పత్తి కొనుగోలు చేయాలి
- వ్యాపారులను ఆదేశించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న
- మార్కెట్‌ను సందర్శించిన జిల్లా మార్కెటింగ్ అధికారి



**జమ్మికుంట, ఫిబ్రవరి13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు వ్యాపారులు సిసిఐ కొనుగోలు చేయడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉత్తర తెలంగాణలోనే రెండో అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో గత మూడు రోజులుగా సీసీఐ కొనుగోలు చేయడం లేదు. ఆధార్ ప్రామాణికత సర్వర్ ప్రాబ్లం కావడంతో కొనుగోలు చేయకపోగా ప్రవేట్ వ్యాపారులు మార్కెట్లోకి వచ్చి వేలం పాటల ద్వారా కొనుగోలు చేయకపోవడంతో ఉదయం 6 గంటలకు వచ్చిన రైతన్నలు 11 గంటల వరకు మార్కెట్లోనే పడిగాపులు కాచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాదాపు 30 నుండి 60 కిలోమీటర్ల దూరం నుండి జమ్మికుంట పత్తి మార్కెట్ కు పత్తి తీసుకొని వచ్చినప్పటి నుండి తమ వద్దకు వ్యాపారులు కానీ ఆర్థిదారులు కానీ అధికారులు కానీ ఎవరూ రాలేదని, వ్యాపారులందరూ సిండికేట్ గా మారి సిసిఐ కొనుగోలు చేయకపోవడంతో తక్కువ ధరలు నిర్ణయిస్తూ రైతన్నలను ఆగం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ఇదే విషయంపై మార్కెట్ చైర్పర్సన్ స్వప్న అర్థిదారులతో సమావేశమై మార్కెట్ కు వచ్చిన రైతులకు వేలంపాటల ద్వారా గరిష్ట ధరలు నిర్ణయించాలని ప్రైవేట్ వ్యాపారులందరూ సైతం మార్కెట్ కు వచ్చి కొనుగోలు జరిగేలా చూడాలని ఆదేశించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ను డిఎంఓ షాబుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన పత్తిని సిసిఐ కచ్చితంగా కొనుగోలు చేస్తుందని ఆ విషయంలో ఎలాంటి అనుమానాలు రైతులు పెట్టుకోకూడదని సర్వర్ ప్రాబ్లం ఉన్నందునే కొనుగోలులో జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు తేమ లేకుండా పత్తిని తీసుకుని వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఇదే విషయంపై మార్కెట్ పాలకవర్గం సైతం వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.



# క్షణాల్లో తలనొప్పి తగ్గాలంటే

**తలనొప్పిగా ఉంది అనే మాట మనం చాలా కామన్‌గా వింటాం. ఈ సమస్య రాగానే కొంతమంది తగ్గాలని ట్యాబ్లెట్స్ వేసుకుం టారు. అయితే, అలా కాకుండా తలనొప్పిని సహజంగానే తగ్గిం చేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుని తలనొప్పిని దూరం చేసుకోండి.**





**కారణాలు...**నిజానికీ తలనొప్పి రావడానికి చాలా కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, సరిలేని ఆహారం, ఎక్కువగా ఆల్కహాల్ తీసుకోవడం, కళ్ళు అదే పనిగా చూడడం, హైబీపీ, మైగ్రేన్స్, సైనస్, జలుబు, ధూమపానం, కాలుష్యం.. ఇవన్నీ కూడా తలనొప్పికి కారణాలే. అయితే, ఈ తలనొప్పిని తగ్గించేందుకు కొన్ని సహజ మార్గాలున్నాయి. అవేంటో తెలుసుకోండి.

**నీరు తాగడం...**

డీహైడ్రేషన్ వల్ల కూడా తలనొప్పిగా ఉంటుంది. కాబట్టి, ఆ సమస్యని తగ్గించేందుకు నీటిని తాగండి. వీటితతో పాటు హెర్బల్ డ్రింక్స్ తాగొచ్చు. అల్లం టీ, లెమన్ టీల వంటివి రక్తనాళాల వాపుని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. వికారాన్ని తగ్గిస్తాయి.

**నమలొద్దు...** కొంతమంది చూయింగ్ గమ్‌ని అదేపనిగా నములు తుంటారు. దీని వల్ల దవడ ప్రాంతం, బుగ్గల లోపలం భాగంలో నొప్పి ఉంటుంది. దీంతో తలనొప్పి తగ్గుతుంది. మెత్తని ఆహారాలు తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**మసాజ్...** మనం జుట్టుని టైట్‌గా జడవేసిన తలనొప్పి వస్తుంది. కాబట్టి, జడని లూజ్‌గా వేసుకుని తలపై మెల్లిగా మసాజ్ చేయండి. దీని వల్ల చాలా వరకూ రిలాక్స్ అవుతారు. తలనొప్పి తగ్గుతుంది. నుదురు, మెడపై మెల్లిగా మసాజ్ చేస్తే ఒత్తిడితో వచ్చే టెన్షన్ తలనొప్పి తగ్గుతుంది. ఎసెన్షియల్ ఆయిల్‌తో కనుబొ మ్మలు, నుదుటిపై మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరుగుతుంది. పుదీనా, తులసి, లావెండర్ నూనెలు కూడా వీటికి హెల్ప్ చేస్తాయి.

**రెస్ట్ తీసుకోవడం...** తలనొప్పిగా ఉన్నప్పుడు కాసేపు ఈ పని చేయకుండా రెస్ట్ తీసుకోండి. వీలైతే ఓ చీకటి గదిలో 1, 2 గంటలు పడుకోవడం, మొబైల్స్, గ్యాడ్జెట్స్ వాడకాన్ని తగ్గించడం, రెస్ట్ తీసుకోవడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**కోల్డ్ ప్యాక్...** కొన్ని సార్లు అధిక వేడి కారణంగా కూడా తలనొప్పి పెరుగుతుంది. కాబట్టి, నుదుటిపై కోల్డ్ ప్యాక్‌ని అప్లై చేయండి. ఐస్ ప్యాక్స్‌ని మెత్తని గుడ్డలో పెట్టి నుదుటిపై అప్లై చేయండి. 15 నిమిషాల వరకూ ఇలానే చేస్తే తలనొప్పి తగ్గుతుంది. దీని వల్ల తలతిరగడం, మాట్లాడడంలో ఇబ్బంది, వంటి లక్షణాలు కూడా తగ్గుతాయి.

## రోజూ ఉదయాన్నే కాఫీ

# తాగుతున్నారా

**చాలా మందికి ఉదయం లేవగానే వేడివేడిగా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. పొరపాటున ఒక్కరోజు ఏదైనా కారణంవల్ల కాఫీ తాగలేక పోయారంటే ఏదో కోల్పోయామన్న భావనలో ఉంటారు. కానీ ఉదయాన్నే కాఫీ తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఖాళీ కడుపుతో కాఫీ తాగేవాళ్లు భవిష్యత్తులో అనేక ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. నిపుణులు వెల్లడించిన ప్రకారం ఆ దుష్ప్రభావాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..**



**దుష్ప్రభావాలు...**

ఉదయం లేవగానే కాఫీ తాగడంవల్ల కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ పెరుగుతుంది. అదేవిధంగా కార్టిసాల్ స్థాయిలు పెరగడానికి కారణమవుతుంది. ఇది మానసిక ఒత్తిడిని పెంచుతుంది. ఆందోళన, భయం పెరుగుతాయి. అంతేగాక రోజూ ఉదయాన్నే కాఫీ తాగే అలవాటు రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తుంది. విశ్రాంతిని, ఏకాగ్రతను దెబ్బ తీస్తుంది.. కాఫీలో టానిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఐరన్, కాల్షియం సహా కొన్ని పోషకాల శోషణకు ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల శరీరం త్వరగా రోగాలబారిన పడుతుంది. కెఫీన్, యాసిడ్ స్థాయిల కలయిక కడుపుని చికాకు పెడుతుంది. దాంతో కడుపులో నొప్పి, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లెక్స్‌కు కారణమవుతుంది. అలాగే ఖాళీ కడుపుతో కాఫీని తీసుకుంటే అందులోని కెఫిన్ రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏదైనా తిన్న తర్వాత కాఫీని తాగితే మాత్రం పెద్దగా ప్రమాదమేమీ ఉండదని పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో తాగినప్పుడు మాత్రమే కాఫీ ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.

## వర్షాకాలంలో ఈ కూరగాయలతో

# ఆరోగ్యానికి మేలు




వర్షాకాలం చిరుగాలులు, వర్షాలతో ఆహ్లాదం పంచినా ఇన్ఫెక్షన్లు, వైరస్‌ల ముప్పు ఈ సీజన్‌లో పొంచిఉంటుంది. వాతావరణ పరిస్థితులు మారడంతో జీర్ణ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివీ తలెత్తుతుంటాయి. నిర్దిష్ట కూరగాయలను తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషక విలువలతో కూడిన కూరగాయలను నిత్యం తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో తలెత్తే అనారోగ్యాల ముప్పును నివారించవచ్చు. ఇక వర్షాకాలంలో కాకర కాయ శరీరానికి ఎంతో మంచిది. కాకర ఇమ్యూనిటీని బలోపేతం చేయడంతో పాటు కాలేయం శుభ్రపరిచి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇక ఈ సీజన్‌లో సొరకాయ కూడా ఎంతో మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. సులభంగా జీర్ణం కావడంతో పాటు జీర్ణ సమస్యలు దరిచేరకుండా ఉంచడంతో పాటు ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. మరోవైపు సొరకాయ తరచూ తీసుకోవడంతో మలబద్ధకం నివారించి అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలు దరిచేరవు. ఇక వర్షాకాలంలో తీసుకోవాల్సిన కూరగాయలను పరిశీలిస్తే..

కాకరకాయ, సొరకాయ, బీరకాయ, పాలకూర, మెంతికూర, మునగ, క్యారట్, బీట్రూట్, గుమ్మడి కాయ, బెండకాయ

# అవని

## అందానికి ఆజ్యం

*భారతీయుల ఆహారంలో నెయ్యికి ఉన్న ప్రాధాన్యం తెలిసిందే. ఆరాధనలోనూ నెయ్యికి అగ్రాసనమే. ఆజ్యం, ఘృతం దీనికి పర్యాయపదాలు. మనం ఇష్టంగా ఆరగించే నెయ్యిలో ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ కారణంగానే దీన్ని వందల ఏండ్లుగా భారతీయ సంప్రదాయ సౌందర్య సాధనాల్లో విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆజ్యం అందం పెరగడానికీ ఉపకరిస్తుందన్నమాట!*



**మాయిశ్చరైజర్‌గా...** నెయ్యి చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. ఇందులో ఉన్న ఫ్యాటీ ఆమ్లాలు పొడిబారిన చర్మానికి పోషణనిస్తాయి. తేమనిస్తాయి. కొంచెం నెయ్యి తీసుకుని ముఖానికి, శరీరానికి సున్నితంగా మర్దనా చేస్తే సరి. పొడిబారిన చర్మం మళ్లీ హైడ్రేట్ అయిపోతుంది.

**పెదవులకు పూతగా...** మృదువైన పెదవుల కోసం నెయ్యిని పల్చటి పొరలా పూసుకోవాలి. ఇలా చేస్తే పొలుసులు బారిన పెదవులకు హైడ్రేషన్ లభించి తేమతో ఉంటాయి.

**హెయిర్ కండిషనర్....** నెయ్యిని కొద్ది పరిమాణంలో తీసుకోవాలి. దాన్ని గోరువెచ్చగా వేడిచేయాలి. మాడు, వెంట్రుకలకు పట్టించి ఓ గంటపాటు ఉండనివ్వాలి. తర్వాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కురులకు, మాడుకు మంచి పోషణ లభిస్తుంది. వెంట్రుకలు మృదువుగా, మెరుస్తూ ఉంటాయి.

**వయసు పెరుగుదలకు అడ్డుకట్ట...** నెయ్యిలోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ఛాయలతో పోరాడతాయి. నెయ్యిని పూసుకొంటే ముఖం మీద ముడతలు, గీతలు తగ్గిపోతాయి.

**కంటికింద వలయాలు...** కండ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలు, చర్మం సాగుదలను అరికట్టాలంటే కొద్ది మొత్తంలో నెయ్యిని పడుకునే ముందు కండ్ల కింద రుద్దుకోవాలి.

**చర్మం పైపొరకు రక్షణగా..** చర్మం పైపొర సంరక్షణలో, దాన్ని మృదువుగా ఉంచడంలోనూ నెయ్యి సహకరిస్తుంది.

**పాదాలకు మలాం....** పొడిబారిన, పగుళ్లిచ్చిన మడమలకు పడుకునే ముందు నెయ్యి రాసుకోవాలి. తర్వాత సాక్స్ వేసుకోవాలి. అలా రాత్రంతా ఉంచాలి. దీంతో మొండి చర్మం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**మేకప్ రిమూవర్...** మేకప్ తొలగించుకోవడానికి నెయ్యి సహజమైన రిమూవర్‌గా పనికివస్తుంది. ముఖానికి నెయ్యిని ఐప్లై చేసి మేకప్ పోయేవరకు సున్నితంగా మర్దనా చేయాలి. తర్వాత గోరువెచ్చటి తడిగుడ్డతో తుడుచుకోవాలి. దీంతో చర్మం శుభ్రపడుతుంది. మాయిశ్చరైజ్ కూడా అవుతుంది.

# నినాదం మార్కెట్

# NINADAM MARKET

## వాటర్ బాటిళ్లతో

# కోట్ల ఆదాయం

### ఐఆర్సీటీసీకి కలిసొచ్చిన కొత్త బిజినెస్



ప్రయాణికుల దాహం తీర్చేందుకు భారత రైల్వే తీసుకున్న ఓ నిర్ణయం వారికి లాభాల పంట పండుతోంది. గడిచిన కొన్ని సంవత్సరాలుగా వాటర్ బాటిళ్ల బిజినెస్ లో ఐఆర్సీటీసీ కోట్లు గడిస్తోంది. వీరి ఆదాయపు లెక్కలు చూస్తే మీరు కూడా ముక్కున వేలేసుకుంటారు.. ప్రయాణికుల సౌకర్యార్థం ఐఆర్సీటీసీ రైల్ నీర్ పేరుతో సొంత బ్రాండ్ ను ప్రారంభించింది. రైలు ప్రయాణికులకు స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యంగా మొదలైన ఈ బిజినెస్ దినదినాభివృద్ధి చెందుతోంది. చూస్తుండగానే ఈ సంస్థకు కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిపెడుతోంది. ప్రయాణికులకు లీటర్ వాటర్ బాటిల్ ను రూ.15కే అందుబాటులో ఉంచింది. రైల్ నీర్ పేరుతో వీటి అమ్మకాలు చేపట్టింది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్(ఐఆర్సీటీసీ) కి ప్రస్తుతం ఇదో మంచి ఆదాయ వనరుగా మారింది. దీని ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తోంది. రోజుకు 14 లక్షల రైల్ నీర్ బాటిళ్లను ఉత్పత్తి చేస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు రూప 39.5 కోట్ల విలువైన బాటిళ్లను ఉత్పత్తి చేసింది. అంటే ప్రతిరోజూ దాదాపు 10. 82 లక్షల యూనిట్ల వాటర్ బాటిళ్లను అమ్ముతోంది. గత ఆర్థిక సంవత్సరంలో కేవలం వాటర్ బాటిళ్లను మాత్రమే అమ్మి రూ.29.22 కోట్లను ఆర్జించి రికార్డు క్రియేట్ చేసింది.

**రైల్ నీర్ ఎక్కడ తయారు చేస్తారు..?** ఐఆర్ సీటీసీకి మొత్తం 16 ప్లాంట్లు ఉన్నాయి. వాటిలో 4 ప్లాంట్లను సొంతంగా నిర్వహిస్తోంది. 12 ప్లాంట్లను పీపీపీ మోడల్ లో నిర్వహిస్తున్నారు. ఈ ప్లాంట్లు నంగ్లోయి, దానాపూర్, పాలూర్, అంబర్నాథ్, అమేథి, పర్సాల, బిలాస్పూర్, సనంద్, హాపూర్, మందిదీప్, నాగ్పూర్, జాగిరోడ్, మనేర్, సంక్రైల వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. వీటిలో అమేథి, పర్సాల, నాగ్పూర్, సనంద్, హాపూర్, మందిదీప్, జాగిరోడ్, మనేర్ మరియు సంక్రైల్ ప్లాంట్లు పీపీపీ మోడల్ కింద నిర్వహించబడుతున్నాయి.

**లాభం ఎంతొచ్చిందంటే..** తాజా నివేదికల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ మొత్తం 395 మిలియన్ బాటిళ్ల నీటిని ఉత్పత్తి చేసింది. గత ఏడు సంవత్సరాలలో వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేసింది. 2003లో రైలు ప్రయాణీకుల కోసం బ్రాండెడ్ ప్యాకేజ్డ్ తాగునీటిని అందించేందుకు రైల్ నీర్ ను ప్రారంభించింది. రైల్ నీర్‌ను అత్యాధునిక ప్లాంట్‌లో ప్రాసెస్ చేస్తారు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ ప్లాంట్, ఇక్కడ ఏ దశలోనూ నీటిని చేతులు తాకవు. ఉత్పత్తి సమయంలో అధిక నాణ్యతను నిర్ధారించడానికి మొత్తం ప్రక్రియ ఐఆర్సీటీసీ నియంత్రణ, పర్యవేక్షణలో ఉంటుంది.

## మ్యూచువల్ ఫండ్స్ ద్వారా మతిపోయే రాబడి




భారతదేశంలో ఇటీవల కాలంలో పెట్టుబడిదారుల సంఖ్య పెరిగింది. గతంలో స్థిర ఆదాయాన్ని ఇచ్చే ప్రభుత్వ మద్ద తుతో ఉన్న పథకాల్లో పెట్టుబడి పెట్టేవారు. కానీ పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్స్, మ్యూచు వల్ ఫండ్స్ వంటి పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపే వారు కూడా ఇటీవల కాలంలో పెరిగారు. ఈ నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్స్‌లో మిడ్-క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడితో వచ్చే రాబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పెట్టుబడి దారులు గణనీయమైన వృద్ధికి సిద్ధంగా ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక రాబడిని పొందవచ్చు. ఇలాంటి వారికి మిడ్-క్యాప్ మ్యూచువల్ ఫండ్స్ మంచి ఎంపికగా మారాయి. గత ఐదు సంవత్సరాల్లో అనేక మిడ్-క్యాప్ ఫండ్లు స్థిరంగా 25 శాతానికి పైగా రాబడిని అందించాయి. అందువల్ల వృద్ధి అవకాశాలను ఉపయో గించుకోవాలనుకునే పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన ఎంపికలుగా నిలిచాయి. అయితే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు మీ రిస్క్ టాలరెన్స్, ఆర్థిక లక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. మ్యూచు వల్ ఫండ్స్ అనేవి పెట్టుబడిదారులు ముందస్తు అను భవం లేకుండా ఈక్విటీ లేదా డెట్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడానికి అనుమతించే ఆర్థిక సాధనాలు. ఈ ఫండ్స్ అనేక మంది పెట్టుబడిదారుల నుంచి మూలధనాన్ని సమీకరించి ఆపై డిమాండ్‌కు అనుగుణంగా ఈక్విటీ లేదా డెట్ మార్కెట్లలో పెట్టుబడి పెడతారు. అందుకు వారు చార్జీలను మినహాయించుకుని తర్వాత లాభాలను తమ పెట్టుబడిదారులకు తిరిగి ఇస్తారు. అయితే ఒక్కోసారి మార్కెట్లలో అస్థిరత కారణంగా పెట్టుబడిదా రులు తమ పెట్టుబడులపై ప్రతికూల రాబడిని ఎదుర్కొనే అవకాశం ఉంది. అయితే వివిధ రకాల మ్యూచువల్ ఫండ్స్‌లో మిడ్-క్యాప్ మ్యూచువల్ ఫండ్ల ద్వారా తమ మూలధనంలో ఎక్కువ భాగాన్ని మిడ్-క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడి పెడతారు. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలు దాదాపు రూ. 5000-20000 కోట్ల మధ్య మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగి ఉంటాయి. గత ఐదు సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 25 శాతానికి పైగా రాబడిని అందించిన మిడ్-క్యాప్ కేటగిరీలో టాప్-1గా క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ నిలిచింది. ఈ ఫండ్స్ ఐదేళ్లల్లో పెట్టుబడిదారులకు 31.26 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ ఎన్ఏవీ రూ.232.79గా ఉంటే ఏయూఎం రూ.8503 కోట్లుగా ఉంది. అలాగే మోతిలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్ ఐదేళ్లల్లో పెట్టుబడిదారులకు 28.97 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ ఎన్ఏవీ రూ.111.10గా ఉంటే ఏయూఎం రూ.25,280కోట్లుగా ఉంది. ఎడెల్వీస్ మిడ్ క్యాప్ ఫండ్ ఐదేళ్లల్లో పెట్టుబడిదారులకు 27.52 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ ఎన్ఏవీ రూ.92.39గా ఉంటే ఏయూఎం రూ.11,720 కోట్లుగా ఉంది. అలాగే హెచ్ఎఫ్‌సీ మిడ్ క్యాప్ ఫండ్స్ ఐదేళ్లల్లో పెట్టుబడిదారులకు 26.66 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ ఎన్ఏవీ రూ.196.63గా ఉంటే ఏయూఎం రూ.74,193 కోట్లుగా ఉంది. మహీంద్రా మాన్యులైఫ్ మిడ్ క్యాప్ ఫండ్ ఐదేళ్లల్లో పెట్టుబడిదారులకు 25.94 శాతం రాబడిని అందించింది. ఈ కంపెనీ ఎన్ఏవీ రూ.374.76గా ఉంటే ఏయూఎం రూ.3352 కోట్లుగా ఉంది.

# సెల్ ఫోన్‌కు ల్యాప్ టాప్‌తో చార్జింగ్ పెడుతున్నారా?..

**స్మార్ట్ ఫోన్ లేని ప్రపంచాన్ని ఒక్క నిమిషం కూడా ఊహించుకోలేం. అంతలా మన జీవితాల్లో ఈ సెల్ ఫోన్ భాగమైంది. కొందరు ఎంటర్ టైన్మెంట్ కోసం వీటిని ఉపయోగిస్తే మరికొం దరు ఆఫీసు పనులు, బిజినెస్‌ల కోసం ఫోన్ వాడుతుంటారు. అయితే, ఎంత చార్జింగ్ పెట్టినా బ్యాటరీ డౌన్ అయ్యే ఫోన్లతో ఎప్పుడూ ఇబ్బందే. అందుకే దగ్గర్లో ఏది అందు బాటు లో ఉండే ఆ పరికరానికి సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతుంటారు. అలాగే ల్యాప్ టాప్ లను కూడా చార్జింగ్ కోసం వాడుతుంటారు. ల్యాప్ టాప్‌లో యూఎస్ బీ పోర్టును ఉపయోగించి ట్యాప్ టాప్ కు కనెక్ట్ చేస్తుంటారు. అయితే, ఇలా చేయడం ఎంత వరకు కరెక్టైనా అనేది పరిశీలిస్తే..**

**ఫోన్ బ్యాటరీకి ముప్పే..**



అడాప్టర్ కు బదులుగా సెల్ ఫోన్ ను ల్యాప్ టాప్ తో చార్జ్ చేయడం వల్ల ప్రయో జనాల కన్నా ప్రమాదాలే ఎక్కువున్నా యని నిపుణులు హెచ్చరి స్తున్నారు. మామూలుగానే ఇలా చార్జింగ్ పెట్టినప్పుడు సాధారణ సమయం కన్నా మరింత ఎక్కువ సమయం తీసుకుంటుంది. దీని వల్ల మీ ఫోన్ బ్యాటరీలో ఎన్నో రకాల సమస్యలు తలెత్తవచ్చు. ఇది ఫోన్ బ్యాటరీ సహజంగా పనిచేసే తీరును మార్చేస్తుంది. యూఎస్ బీ పోర్టులు చార్జర్‌ల కంటే తక్కువ శక్తివంతమైనవి కాబట్టి వీటితో చార్జింగ్ ఎక్కించడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈ ప్రాసెస్ లో మీ ఫోన్ బ్యాటరీ దెబ్బతింటుంది.

**ల్యాప్ టాప్‌కూ నష్టమే..**

మీ సెల్ ఫోన్‌తో పాటు ల్యాప్ టాప్ కు కూడా జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఇలా చేయడం వల్ల ల్యాప్ టాప్ కూడా విపరీతంగా వేడెక్కిపోతుంది. ఒక్కో సారి ఇవి పేలిపోతున్న ఘటనలు కూడా చూస్తుంటాం. అందుకే కేబుల్ సామర్థ్యాన్ని కూడా ఓ సారి పరీక్షించుకోవడం బెటర్.

**ఫోన్‌లో సమస్యలు..**

మీ సెల్ ఫోన్ చార్జర్‌కు బదులు వేరొకరి చార్జర్ ను ఎక్కువ కాలం ఉపయోగించడం వల్ల కూడా మీ ఫోన్ బ్యాటరీ సామర్థ్యం దెబ్బతింటుంది. లేదా తక్కువ రేటుకే వస్తుందని కూడా చౌకగా దొరికే చార్జర్లను కూడా వాడకపోవడమే మంచిది. దీనివల్ల లాంగ్ రన్ లో సెల్ ఫోన్ పాడవడమే కాకుండా దాని వేగం కూడా తగ్గిపోతుంది.

# రెపో రేటు విషయంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం

ఇటీవల కాలంలో పెరిగిన ఖర్చుల నేపథ్యంలో అప్పులు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే నెలవారీ ఆదాయం వచ్చే ఉద్యో గులు అప్పుల చెల్లింపులకు ఈఎంఐ ఆప్షన్‌ను ఎంచుకుంటూ ఉంటారు. అయితే ఆర్‌బీఐ ఇటీవల తీసుకున్న నిర్ణయంతో ఫ్లోటింగ్ వడ్డీ రేట్లతో రుణాలు తీసుకున్న వారికి నెలవారీ ఈఎంఐలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. గత వారం ఆర్‌బీఐ ఎంపీసీ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో ఫ్లోటింగ్ వడ్డీ రేట్లతో రుణాలు పొందిన వారికి ఉపశమనం లభించనుంది. రెపో రేటు తగ్గింపుతో ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఆధారిత గృహ రుణాలు, ఆటోమొబైల్ రుణాలు లేదా వ్యక్తిగత రుణాలకు రుణ ఈఎంఐ మొత్తం తగ్గింపు లేదా ఈఎంఐ వ్యవధిలో తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే కొత్తగా రుణాలు తీసుకునే వారికి కొన్ని వారాల తర్వాత రుణాలపై తక్కువ వడ్డీ రేట్లను పొందవచ్చు. రెపో రేటు అనేది అవుటర్ బెంచ్‌మార్క్‌లతో అనుసంధా నించి ఉన్న రుణాలపై వడ్డీ రేట్లు వెంటనే తగ్గుతాయి. దాదాపు ఒక నెలలోపు ఈ రుణాలపై ఈఎంఐలు తగ్గే అవకాశం ఉంది. అయితే ఎంసీఎల్ఆర్ లింక్డ్ రుణాలు ఈఎంఐలు తగ్గింపులను పొందేందుకు కనీసం రెండు త్రైమాసికాలు పట్టవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గింపు తర్వాత ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్ వివరాలు వెల్లడించారు. అలాగే ప్రస్తుత డిపాజిట్లు కాంట్రాక్ట్ రేటుకు అనుగుణంగా కొనసాగుతాయని, కొత్త డిపాజిట్లలో మాత్రమే మార్పులు కనిపిస్తాయని వివరించారు. ఎంసీఎల్ఆర్ లింక్డ్ రుణాలు బ్యాంకు నిధుల ఖర్చు, డిపాజిట్ రేట్లు, నిర్వహణ ఖర్చుల ద్వారా ప్రభావితమవుతాయి. అందువల్ల ట్రాన్స్మిషన్ ప్రక్రియ నెమ్మది స్తుంది. అలాగే ఈ రుణాలు సాధారణంగా ఆరు నెలల రీసెట్ వ్యవధిని కలిగి ఉంటాయి. అయితే ఏదైనా రుణం తీసుకునే సమయంలో ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఆధారిత రుణాల గురించి పూర్తి వివరాలను తెలుసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## 42 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- డయాలసిస్ యూనిట్ నిర్వహణకు అవసరమైన అదనపు పనులు చేపట్టాలి
- ఈ భవనాన్ని సమర్థవంతంగా వినియోగించాలి
- 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,ఫిబ్రవరి 13 నినాదం: ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగణంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవనాన్ని నిర్మించామని,వీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా ఆసుపత్రి యంత్రాంగం ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన భవనంలోకి డయాలసిస్ యూనిట్ తరలింపు కోసం అదనపు స్పేస్ అవసరం పడుతుందని, దీనికోసం చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా,శ్రీధర్,డా, వాసుదేవ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చికెన్, మటన్ సెంటర్ల యజమానులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్
- మున్సిపల్ కేంద్రంలో పలు చికెన్, మటన్ సెంటర్ల ఆకస్మిత తనిఖీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** చికెన్,మటన్ సెంటర్ దుకాణ యజమానులు ని బంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ హెచ్చరిం చారు. గురువారం మండలకేంద్రం లోని పలు చికెన్, మ టన్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనల ప్రకారం చికెన్, మటన్, సెంటర్ యజమానులు తమ దుకాణాలలో శుభ్రత పాటించి వ్యర్థ పదా ర్థాలు నిలువ లేకుండా చూడాలని అన్నారు. అలా గే స్వచ్ఛమైనమంచినీరును శుభ్రపరచేందుకు వా డాలని,ప్రజలకు నాణ్యతతో కూడిన చికెన్, మట న్, విక్రయించాలని అని అన్నారు. మృతి చెందిన కోళ్లను,మేకలను కోసి విక్రయించవద్దని సూచించా రు.కోళ్ల,మేకలు నుండి వచ్చిన వ్యర్థాన్ని డ్రైనేజీల లో ఊరు చివర రోడ్ల పక్కన పడేసిన వారిపై చర్య లు తీసుకొని జరిమానాలు విధిస్తామని,నిబంధన లు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక నుండి నుండి తరచూ తనిఖీలు నిర్వహిస్తా మని పేర్కొన్నారు. కమిషనర్ వెంట సిబ్బంది రా జు, వినోద్ పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** మహిళ సంఘసభ్యులు తీసుకున్న రుణాలు నిర్ణీ త వాయిదా మేరకు సకాలంలో చెల్లించాలని ము న్సిపల్ కమిషనర్ మహమ్మద్ రియాజ్ సూచిం చారు.గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో రిసోర్స్ పర్సన్ మెప్మా సిబ్బందిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని అన్నారు.రుణా లు పొందిన వారు చెల్లించకపోవడంతో సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రు ణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని, అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందే అవకాశం పోతుందని, రుణాలను వాయిదాల పద్ధతిలో చె ల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలని అన్నారు. ఇట్టి రుణాలు మార్చి 31 వ తేదీ లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మా లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. ఓ. (కమ్యూనిటీ ఆర్గనైజర్ )స్వరూప, మెప్మా ఆర్ పిలు, ఓబీలు,పలువురు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం : చాడ వెంకటరెడ్డి




**పెద్దపల్లి ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్ ):** ప్రజా సమస్యలపై సి.పి.ఐ, ఆధ్వర్యంలో రాజులేని పోరాటాలు చేస్తామని సి.పి.ఐ,జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సి.పి.ఐ,పార్టీ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి తాంద్రా సదానందం అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ,అగ్రరాజ్యం అమెరిక భారతీయుల పట్ల అవలంబిస్తున్న విధానాన్ని తప్పుపట్టారు.మోదీ ట్రంప్ కు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. మోదీ, అదాని,ట్రంపు లు ఒకే గొడుగు క్రింది వారని,ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి మోసం చేయడం వారికి అలవాటేనని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణనలొ పాల్గొనని వారికి మరొక అవకాశం కల్పించడం న్యాయబద్ధమే నని,తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు లు,రైతుబంధు పడని రైతులకు రైతుబంధు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి తమ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తుపై త్వరలోనే తమ వీధి విధానాలను ప్రకటిస్తామని తెలిపారు. అనంతరం సి.పి.ఐ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవే న శంకర్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున నిలబడే అభ్యర్థులను గెలిపించుకొని తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వాలను త్వరగా పూర్తిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ, జిల్లా కార్యవర్గ సభ్యులు గోసిక మోహన్,గౌతమ్ గోవర్ధన్,కడారి సునీల్,కే కనకరాజ్,తాళ్లపల్లి మల్లయ్య,కోడం స్వామి,ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఫిబ్రవరి 13 నినాదం:** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన విద్యుత్ సరఫరా పనులను 3 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఇప్పటి వరకు 266 అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేశామని,పెండింగ్ ఉన్న 47 అంగన్వాడి కేంద్రాల పనులు 3 రోజులలో పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న మరో 26 అంగన్వాడి కేంద్రాలకు ప్రత్యేకంగా లైన్ వేసి విద్యుత్ సరఫరా కల్పించాలని,ఈ పనులను వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణంలోని చందంపల్లి, రాంపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా పనులు వారం రోజుల వ్యవధిలో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### హామీల అమలులో
# కాంగ్రెస్ పార్టీ విఫలం

- పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి




**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే ఎమ్మెల్సీ ఓట్లు అడగాలని పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పించిన తర్వాత ఓట్లు అడగాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానంలో రు.12 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వ్యక్తులకు ఎలాంటి ఆదాయ పన్ను చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చని హామీలు ఇవ్వడంతో వారిని ప్రజలు ఓడించారని పేర్కొన్నారు. అలాగే తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు. ఢిల్లీ తరహాలోని ఇక్కడ విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా పోరాటం చేస్తామని పేర్కొ న్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న ఎమ్మె ల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్య ర్థులకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ నాయకులు రఘునాథ్, వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



**చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. గురువారం జైకేసారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కన్వీనర్‌గా సమిరెడ్డి జనార్దన్ రెడ్డి నియమించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గుత్త బాల్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి , బిఆరటియు జిల్లా అధ్యక్షులు ఢల్లీ మాధవరెడ్డి ,మండలపార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ ,మెట్టు మహేష్ రెడ్డి ,పధాన కార్యదర్శిఆల్మస్ పేట కృష్ణ ,సీనియర్ నాయకులు కోర్పురి లింగయ్య , డైరెక్టర్ దొడ్డి శ్రీశైలం,బోదాసు వెంకటయ్య,నీల శేఖర్ ,గంగదేవి రమేష్ ,లింగస్వామి ,శంకర్ ,కట్ట రంగనాథ్ ,కోర్పూరి గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయ్ శతజయంతి వేడుకలు



**మంథని టౌన్ ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్ ) :** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ పరిషయ్య అధ్యక్షతన మంథని విద్యార్థి యువత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్పేయి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి సంస్కరణలు దేశాభివృద్ధికి సంబంధించి వారు చేపట్టిన స్వర్ణ చతుర్భుజి రహదారులు, సుపరిపాలన లాంటి అనేక కార్యక్రమాలు ఆయన హయాంలోనే మొదలైనాయని అలాంటి నాయకుని శతజయంతి ఉత్సవాలను మన కళాశాలలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు వాజ్పేయిని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధి లో పాటుపడాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీలలో విజేతలు సిహెచ్ .అనుశ్రీ (ప్రథమ), ఎండి .రేష్మ బేగం (ద్వితీయ), అశ్విత (తృతీయ), వ్యాసరచన పోటీలలో విజేతలు సిహెచ్ .అనుశ్రీ (ప్రథమ), ఎండి. రేష్మ బేగం (ద్వితీయ), ఏ.సంకీర్తన (తృతీయ) బహుమతులు గెలుపొందినారు. ఈ కార్యక్రమంలో మంథని విద్యార్థి యువత , కళాశాల పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షులు కొండేల మారుతి, సభ్యులు బోగోజు శ్రీనివాస్, కొండపాక సత్య ప్రకాష్, సంతోష్, నారమల్ల కృష్ణ, కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, మానస, రజిత, ఫర్జానా, శ్వేత బిందు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్తారంలో కుష్టు వ్యాధి పై అవగాహన



**మంథని ఫిబ్రవరి 13( నినాదం న్యూస్):** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా గురువారం ముత్తారం పీహెచ్ సి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చివరి రోజున కుష్టి వ్యాధి పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి పాల్గొని కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది సామాన్యమైన అంటువ్యాధి. బహుళ ఔషధ చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుందని ఈ వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధిని త్వరగా గుర్తించినట్లైతే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చన్నారు. ఈ వ్యాధి లక్షణాలు చర్మం పైన స్పర్శ లేనటువంటి రాగి రంగులో లేదా గోధుమ రంగులో పాలిపోయిన ,మొద్దు బారిన మచ్చలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సంప్రదించాలన్నారు. ఈ వ్యాధి శాపము పాపము ద్వారా రాదు,వంశ పారంపర్యంగా రాదు. 2027 నాటికి కుష్టు వ్యాధి రహిత భారత దేశంగా ఏర్పరచడం కోసం ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం కుష్టి వ్యాధిగ్రస్తులైన వారికి బెడ్ షీట్స్, చెద్దర్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి , ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్, పిఏసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేందర్ రావు, డిపిఎమ్ఓస్ సువార్త రమేష్ దేవి సింగ్ , పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు



**ధర్మారం ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) :** ఈ రోజు ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ జ్ఞానం గురూజీ దిలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు 41 మంది పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుకరించారు. అలాగే బోర్డు ఎగ్జామ్స్ గురించి విద్యార్థుల్లో ఉన్న భయాన్ని, ఒత్తిడిని పోగొట్టడానికి ఈ క్లాసులు చాలా ఉపయోగపడతాయని దిల్లేశ్వర్ రెడ్డి అన్నారు. పదవ తరగతి పరీక్షలలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అలాగే బట్టి పద్ధతి కాకుండా అర్థం చేసుకుని చదవాలని వారికి సూచించారు. రానున్న పరీక్షల సమయంలో విద్యార్థిని విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని పిక్చర్ ఇమేజినేషన్ చేసుకోవాలని ప్రతిదాన్ని పునఃచరణ నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ పోతు ప్రభాకర్ క్లబ్ ప్రెసిడెంట్ చైర్మన్ తన రాజేందర్ జోన్ చైర్మన్ డాక్టర్ కామణి శ్రీనివాస్ కార్యదర్శి లయన్ ఎండి ముజాహిద్దీన్ ట్రెజరర్ లయన్ కట్ట రమేష్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు మిట్టపల్లి చంద్రకాంత్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి అరుణ మేడం అంజయ్య పలువురు ఉపాధ్యాఇని,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పందించి.. ఫ్లెక్సీలు తొలగింపు


నినాదం ఎఫెక్ట్





**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి 10 రోజులు గడిచిన అధికారులు ఫ్లెక్సీలు తొలగించలేదు. దీంతో నినాదం పత్రికలో గురువారం ప్రచురితమైన 'కోడ్ కూసిన.. మేల్కోలే.' .అనే కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే అధికారులు స్పందించి సిబ్బందితో ఆర్కె-7 గని వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించారు.

## మానవత్వం చాటుకున్న వందన స్కూల్ పూర్వ విద్యార్థులు



**మంథని టౌన్ ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజు పల్లిలో ఇటీవల మరణించిన ఉపాధ్యాయులు ధనుంజయ్ కుటుంబానికి గురువారం పూర్వ విద్యార్థులు (1995-96) బ్యాచ్ రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్నఅని అన్నారు. పిల్లలకు ఎంతో చక్కగా విద్యను బోధించి జీవన విధానానికి దారిని చూపిన గురువు అంబటి ధనుంజయ్ అకాల ఆకస్మిక మరణం పట్ల సంతాపం తెలిపారు. గురువు దశదిన కర్మ రోజున కూచిరాజ్ పల్లి లోని వారి స్వగృ హంలో వందన ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రూ. 20వేలను వారి పిల్లలకు అందించి కుటుంబానికి ధైర్యంకల్పించారు.

## బాలల సమస్యల ఫిర్యాదుకు 1098కు ఫోన్ చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 13 నినాదం న్యూస్ :** బాలల సమస్యలపై ఫిర్యాదులు అందించేందుకు 1098 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గురువారం నిర్వహించిన బాలల సంరక్షణ చర్యల పై సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు,సెమీ ఆర్ఫన్ పిల్లలో స్పాన్సర్షిప్ కు అర్హులైన పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలని,గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బాలల పై జరిగే లైంగిక దాడులను నివారించేందుకు సంబంధిత వ్యవస్థలతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల కార్మికులు లేని జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని ఇటుక బట్టీ లలో పని చేసే పిల్లలు గుర్తించి వారికి విద్య అదే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పిల్లల ద్వారా జరిగే భిక్షాటన వివరాలు,బాల్య వివాహాలు,బాల కార్మికులు ఎక్కడైనా కనబడితే 1098 కు ఫోన్ చేసి వివరాలు అందించాలని అన్నారు.అనాథ పిల్లలను బాల సదనంలో చేర్పించ వచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రతినిధులతో ఎంపీడీఓ సమావేశం



**మంథని టౌన్ ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్):** మంథని మండలంలో ని వివిధ రాజకీయ పార్టీనాయకులు,ప్రతినిధులతో మంథని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ శశికల సమావేశం నిర్వహించారు.మంథని మండల ఎజెండా పోలింగ్ స్టేషన్ ల యొక్క ముసాయిదా జాబితా గురించి నాయకులకు వివరించారు.జరగబోయే స్థానిక సంస్థలు వార్డ్ ల ప్రకారం సర్పంచ్,ఎంపీటీసి, జడ్పీటీసీ పోలింగ్ స్టేషన్ ల గురించి రాజకీయ నాయకుల పార్టీలతో పోలింగ్ స్టేషన్ యొక్క ముసాయిదా జాబితా గురించి నాయకులకు వివరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్,సిపిఎం నాయకులు బూడిద గణేష్,బిఆరెస్ నాయకులు పుప్పాల తిరుపతి,బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్, బీజేపీ నాయకులు బూడిద రాజు,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పర్శవేన మోహన్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు



**ధర్మారం ఫిబ్రవరి 12, (నినాదం న్యూస్):** టిబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా మండలం లోని నందిమేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గ్రామాలలో ఫిబ్రవరి 13 నుండి 27-వరకు ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామంలొ టీబీ లక్షణాలున్న అనుమానితుల గుర్తించి, వారికి తెమడ పరీక్ష కోసం తెమడను సేకరించి "సి బి నాట్" పరీక్షకు పెద్దపెల్లికి పంపించడం జరుగుతుం దని.పరీక్షలో టీబీ పాజిటివ్ వచ్చిన వారికి సత్వర చికిత్స అందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు.స్పుటం పరీక్షలో నెగటివ్ వచ్చి, వ్యాధి లక్షణాలున్న వారిని ఎక్స్రే, కోసం పంపించి దానిద్వారా వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుంది అని ఈరోజులో భాగంగా మేడారం మరియు శాయంపేట గ్రామంలోని ప్రజలను ఉద్దేశించి తెలిపినారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డా.సుస్మిత కోరారు.

# వనం నుంచి జనంలోకి వనదేవతలు

## గుడిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం



## అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**ఆళ్లపల్లి/కరకగూడెం, ఫిబ్రవరి 13 (నినాదం):** కరకగూడెం మండలం పరిధిలోని చిరుమళ్ళ గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ నిండు జాతరకు శిశు, సంక్షేమ శాఖ, పంచాయ తీరాజ్ శాఖ మంత్రి, ములుగు నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు దాన సరి సీతక్క (అన సూయ), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ, డప్పు వాయిద్యాలు ఆదివాసి నృత్యాలతో పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జాతరను ఉద్దేశించే మాట్లాడుతూ... మేడారంను తలపించేలా జాతరను నిర్వహిస్తున్న చందా వంశీయులను, పూజారులను ఆలయ కమిటీ సిబ్బందిని అభినందించారు. మేడారంలో చిన్న జాతర, తల్లి పుట్టిన ఊరులో చిరుమల్ల గ్రామంలో పెద్ద జాతర నిర్వహించుకోవడం, దర్శించుకోవడం సంతోషంగా ఉందని వారన్నారు. ఆలయ అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ సూచనలను పాటిస్తూ వారు ప్రతిపాదించిన ప్రతిదానిని పూర్తి చేస్తానని ఆమె



అన్నారు. వనదేవతలు కొలిస్తే కొంగు బంగారాన్ని అందించే సమ్మక్క సారలమ్మల గద్దెలను అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. కరకగూడెం నుంచి మంగపేటకు వెళ్లే దోమేడ రహదారిని త్వరలో మంజూరు చేసి పనులు పూర్తిచేస్తామని అన్నారు. తల్లుల మీద ఉన్న విశ్వాసం నమ్మకానికి ప్రతీక జాతర అని ఆమె అన్నారు. ఐటీడీఏ ద్వారాగా తక్షణ సహాయం కింద 5 లక్షల రూపాయలు అంద జేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో గుడి ఆవరణ చుట్టు సిసి రోడ్ల నిర్మాణం తో పాటు ప్రహరీ గోడ, ఆలయ కమిటీ తెలిపిన ప్రతి ప్రతిపాదనను లకు తీసుకుంటామని ఆమె తెలిపారు. వనదేవతలు పుట్టలలో, గుట్టలల్లో, చెట్లలో వనదేవతలు నివసిస్తూ ఉంటారని ప్రతి చెట్టును రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆమె తెలిపారు. ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు మండల ప్రజల మీద ఉండాలని అందించే సమ్మక్క సారలమ్మ దీవెనలు ప్రజలపై ఉండి ప్రజల సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు చేయించి గుడిని అభివృద్ధి చేయిస్తానని ఆయన అన్నారు. ఆదివాసి వార సత్వంగా పూజించే సమ్మక్క సారలమ్మ గుడిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. జాతరకొచ్చిన భక్తులు క్షేమంగా వారి వారి గ్రామాలకు చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవఅధ్యక్షులు చందా లింగయ్య దొర, ఆలయ పూజారి చందా వీరయ్య, ధర్మకర్త బిక్షపతి, భూపతయ్య, అధికారులు ప్రజాప్రతినిధులు, ఆదివాసి నాయకులు, ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఫిబ్రవరి 13(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణపై కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారని అన్నారు. అందువల్ల ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందని అన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కరదీపికను రిటర్నింగ్ అధికారులు తప్పనిసరిగా చదవాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నత అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పార్టీ గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు దేవి శ్రీనివాస్, టీ.సంపత్, ఆర్.రవీందర్, పరశురాం శిక్షణ ఇచ్చారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిపిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# దేశంలోనే అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకత్వం తెలంగాణ

- కోటి 12 లక్షల కుటుంబాల్లో సమాచారం స్వచ్ఛందంగా ఇచ్చారు
- 42 శాతం స్థానిక సంస్థల్లో, విద్యా, ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, ఫివరి 13(నినాదం) :** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ డిసిసి కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ, దేశంలోనే అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకత్వం వహించే విధంగా రోల్ మోడల్ గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగి ని పంపి ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు కోటి 12 లక్షల కుటుంబాల్లో సమాచారం స్వచ్ఛందంగా ఇచ్చారు. 150 కుటుంబాలకు ఒక గ్రూపింగ్ గా చేయడం జరిగింది.పదిమంది ఎన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడిని పెట్టి మండల స్థాయి రాష్ట్రస్థాయి లో ఈ ప్రక్రియ కొనసాగింది. వారి కూడా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఫిబ్రవరి 16 నుండి 28వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంకా సమాచారం ఇవ్వని 3.1 శాతం ప్రజలు దీని ని ఉపయోగించుకోవాలి కొంతమంది బిఆర్ఎస్ నేతలు రీ సర్వే జరుగుతుంది అంటున్నారు ఇది రీ సర్వే కాదు ఎవరైతే సర్వేలో మిస్సయ్యారు సర్వేలో సమాచారం ఇవ్వలేధో వారు సమాచారం ఇవ్వడానికి మరొక అవకాశం ఇవ్వడం జరిగింది మార్చ్ మొదటి వారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి క్యాబినెట్ సమావేశం తర్వాత ప్రత్యేక శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రక్రియ దేశవ్యాప్తంగా ప్రకంపనలు కలిగించి మా నాయకుడు రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో బడ్జెట్ సమావేశంలో దీనిని ఆమోదింప చేసుకొని కాంగ్రెస్ కు ఉన్న 100 మంది పార్లమెంట్ సభ్యులతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రధానమంత్రి కేంద్ర మంత్రులతో సహా అన్ని రాజకీయ పార్టీలను కలిసి తమిళనాడులో మాదిరి 69 శాతం రిజర్వేషన్లు ఎలా ఉపయోగిస్తున్నారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రిజర్వేషన్ల పెంపు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది మళ్లీ ఇప్పుడు మాత్రమే జరిగింది.ఈ విలేకరుల సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు నాయకులు కోమటిరెడ్డి పద్మకర్రెడ్డి, ఎండి తాజ్ ,వైద్యుల అంజన్ కుమార్ ,సిరాజు హుస్సేన్ ,పులి ఆంజనేయులు గౌడ్ ,గడ్డం విలాస్ రెడ్డి ,ఆకారపు భాస్కర్ రెడ్డి, ముత్యం శంకర్ ,బుచ్చిరెడ్డి, మాచర్ల ప్రసాద్, సరిల్ల ప్రసాద్ ,అజీమ్ మహమ్మద్, మహమ్మద్ అలీ ,పురం రాజేశం, ముల్కల ప్రవీణ్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల ప్రకాష్, పంజాల స్వామి గౌడ్, కామిరెడ్డి రామిరెడ్డి ,బొబ్బిలి విక్టర్, సలీమ్ మద్దీన్, మెండి చంద్రశేఖర్ ,ఇన్నారెడ్డి ,నిహాల్ ,నెల్లి నరేష్ , వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కుంభాల రాజకుమార్ పాల్గొన్నారు





# ప్రజల పక్షాన పత్రిక లు నిలవాలి

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, ఫిబ్రవరి 13 (నినాదం న్యూస్)** ప్రజల పక్షాన పత్రికలు నిలవాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం నినాదం దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరించారు. నిజాన్ని నిర్భయంగా రాసినప్పుడే పత్రికలు ప్రజల మన్నలను పొందుతాయన్నారు. ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు పొందేందుకు పత్రికలో కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రిపోర్టర్ శివ కుమార్ పాల్గొన్నారు.

నినాదం సినిమా

# ఆ రెండు సినిమాల్లో నటించడం నా అదృష్టం : నిధి అగర్వాల్

నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. 'హరిహర వీరమల్లు' లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హర్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే 'ది రాజా సాబ్' చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం'' అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఆ సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ప్రభాస్ ఫన్నీ పర్సన్. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆతురతగా ఎదురుచూస్తున్నా'' అని అన్నారు.




# ఆయన నాకు దైవంతో సమానం

మెగాస్టార్ చిరంజీవి తనకు, తన కుటుంబానికి దైవంతో సమానం అని చెబుతోంది హీరోయిన్ ఊర్వశీ రౌతెల ఆయన మాకు ఏమీ కారు.. సినిమాలో నటించిన చిన్న పరిచయం అంతే. కానీ కష్టంలో ఎంతో అండగా నిలిచారు. అందుకే ఆయన్ను దైవంలా భావిస్తున్నామని, తమ బలానికి ఆయనొక లైట్‌హౌస్ లాంటివారని అంటోంది ఊర్వశీ. ఇంతకీ ఏం జరిగిందంటే. ఇటీవల ఊర్వశీ తల్లి మీను రౌతెల ఆస్పత్రి పాలైంది. ఆమె ఎడమ కాలిలో ఎముకలో ఇంట్రా ఆర్టిక్యూలర్ ఫ్రాక్చర్ అయింది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పగా ఊర్వశీ చిరంజీవిని సహాయం కోరింది. అందుకు స్పందించిన చిరంజీవి కోల్‌కత్తా అపోలో ఆస్పత్రి బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేశారు. డాక్టర్లు సర్జరీ చేయడంతో ఆమె ఆ సమస్య నుంచి గట్టెక్కింది. ఈ విషయమై తమ కుటుంబం చిరంజీవికి జీవిత కాలం రుణపడి ఉంటామని చెబుతోంది. ''చిరంజీవిగారి సేవా కార్యక్రమాల గురించి ఎంతో విన్నాను. 'వాల్తేరు వీరయ్య' సాంగ్ షూటింగ్‌లో నేను ఆయన్ను ఎంతో గమనించాను. ఆపద అన్నవారికి నేను చూస్తుండగానే ఎంతో సాయం అందించారు. ఆ సాయం నా వరకూ కూడా వచ్చింది. అమ్మ ఎడమ కాలి ఎముకకు పెద్ద సమస్యే వచ్చింది. ట్రీట్‌మెంట్ విషయంలో ఎక్కడా సరైన సమాధానం దొరకలేదు. అప్పుడు చిరంజీవిగారి సాయం కోరాను. ఎంతో మొహమాటంగా అడిగాను.






# నన్ను ఎంతో వేధించాడు : ఐశ్వర్య రాజేష్

దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమా తో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలి పింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమ ను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందు లు పడిరదని తెలిపింది. రిలేషన్ షిప్ గురించి మాట్లా డుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్‌లో ఉన్నానని తెలిపింది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741